


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు 11


## నగర పారిశుధ్యంపై

# జిహెచ్ఎంసి ప్రత్యేక దృష్టి

- యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పారిశుధ్య పనుల తనిఖీలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్
- పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం
- జీహెచ్ఎంసీ ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌కు ప్రజలు సహకారం అందించాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం సేరిలింగంపల్లి జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ సర్కిల్‌లో బోరబండ కుంట, సున్నం చెరువు, ఎస్‌పిఆర్ హిల్స్, కార్మికనగర్ పీటీ పాయింట్, రహ్మత్‌నగర్, జానకమ్మతోట, నవీన్‌నగర్ ప్రాంతాలలో కమిషనర్ జోనల్ కమిషనర్ భోర?డే హేమంత్ సహదేవరావు, హెల్త్ శానిటేషన్ అదనపు కమిషనర్ సి.ఎన్. రఘు ప్రసాద్, సర్కిల్ అధికారు లతో కలిసి సుమారు రెండు గంటల పాటు విస్తృతంగా పర్యటించారు.

మిగతా 2లో

## గ్రామీణ సంస్కృతి తెలిపేదే

# బొడ్రాయి పండుగ

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్**




హయత్ నగర్, మేజర్ న్యూస్ః గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలను తెలిపేదే బొడ్రాయి పండుగ అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం బుధవారం బొడ్రాయి పండుగ విషయమై స్థానిక అయ్యప్ప ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు గ్రామ పెద్దలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి, మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తర్వాత హయత్ నగర్ గ్రామంలో బొడ్రాయి పండుగ చేసేందుకు గ్రామస్తులంతా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. రంగారెడ్డి జిల్లాలో మండల కేంద్రంగా హయత్ నగర్ కు ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడ బొడ్రాయి పండుగ చేసి చాలా సంవత్సరాలు అవుతోందని, మళ్లీ ఇప్పుడు చేసేందుకు పూనుకోవడం మంచి విషయమని చెప్పారు. కానీ, గ్రామంలో స్థానికత అనే బేధాభిప్రాయాలు మీటింగ్‌లో వచ్చాయని, పండుగ విషయమై మరోమారు గ్రామస్తులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎన్నో ఏండ్ల తర్వాత తన సొంత గ్రామం హయత్ నగర్ బొడ్రాయి పండుగ చేయనుండడం గ్రామస్తుడిగా తనకు ఎంతో సంతోషంగా ఉందని మధుయాష్కీ అన్నారు. అందరినీ కలుపుకొని ముందుకెళ్తామని చెప్పారు. వేడుల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో హయత్ నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్, నాయకులు కళ్లెం బాల్‌రెడ్డి, నక్క రవీందర్ గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, పారంద రమేశ్, బోడ భిక్షపతి, ఎర్ర రవీందర్, బాల్‌రాజ్, మధు, కాటెపాక స్కైలాబ్, విష్ణు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక రంగాన్ని భారత దేశానికి పరిచయం చేసిన నేత రాజీవ్ గాంధీ

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సాంకేతిక రంగాన్ని పరిచయం చేసి, భారత దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుని వెళ్ళిన విజన్ ఉన్న గొప్పనేత, దార్శనికుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలాలి చౌర స్తాలో

మిగతా 2లో

# సాధుల్లా నగర్‌లో...ఎన్నాళ్ళు ఇలా....?

- ఇళ్ల మధ్యనే ఏరులా పారుతున్న మురుగు నీరు
- అంతర్గత వీధుల్లో అపరిశుభ్రత, భరించ లేని దుర్వాసన, దోమల బెడద
- రోగాల బారిన పడుతున్నా పట్టించుకోరా...?
- కాలనీ వాసుల ఆవేదన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని సాధుల్లానగర్ అత్యధికంగా ముస్లింలు నివాసం ఉండే ప్రాంతమిది. మౌలాలి గుట్ట సమీపంలోని ఈ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య స్థానికులను పట్టి పీడిస్తుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్లుగానే ఇళ్ళు, పెద్ద పెద్దభవనాలు ఇక్కడ ఉన్నాయి. కానీ నేటికీ దశాబ్దాల కాలం క్రితం అప్పటి జనాభా అవసరాలకు తగ్గట్లుగా ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ ఉంది. అయితే ప్రతి సంవత్సరం గృహ సముదాయాలు పెరిగి పోతున్నా, మౌలిక సదుపాయాలు కొరవడ్డా యి. ముఖ్యంగా పురాతన కాలం నాటి డ్రైనేజీ కచ్చా కాలువలు దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు వర్షం కురిసిన ప్రతి సారి మౌలాలి గుట్టపై నుంచి వరద నీరు ఈ కాలనీకి

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
21 ఆగస్టు 2025

# సాధుల్లా నగర్‌లో...ఎన్నాళ్ళు ఇలా....?

**మొదటి పేజీ తరువాయి :** చేరుతుం టుంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా మౌలాలి గుట్టపై నుంచి వచ్చే వరద నీటితో పాటుగా, ఎగువనున్న సమీప కాలనీల నుంచి సాధుల్లానగర్ కు వరద, డ్రైనేజీ నీరు చేరి కాలనీ అంతా ఏరులా మారుతుంటుంది. కాలువల పూడికతీత చేపట్టక పోవడంతో ఇళ్ళలో నుండి మురుగు నీరు, పురాతన కాలం నాటి యుజీడి ద్వారా సాఫీగా వెళ్ళక పోవడంతో ఎక్కడి కక్కడ ఓవర్ ఫ్లో అవుతుంటుంది. అనునిత్యం ఇక్కడ మ్యాన్ హోల్స్ ఓవర్ ఫ్లో అయి డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరుతుంది. ప్రధానంగా వర్షాకాలంలో స్థానికుల అవస్థలు వర్ణనాతీతం. ఇటీవల వర్షాలు కూడా బాగా కురుస్తుండటంతో వరద, డ్రైనేజీ నీరు ఓవర్ ఫ్లో అవుతుందని, దీంతో తాము మురుగు నీటితో సహవాసం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు లబోదిబోమంటున్నారు. డ్రైనేజీ నీరు ఇంటి ముంగిటనే చేరుతుండ టంతో భరించ లేని దుర్వా సన, అపరిశుభ్రతతో తాము ఇళ్ళ లో ఉండలేక పోతున్నామని స్థాని కులు తెలిపారు. సమీపంలో నే మజీద్ ఉంది. మజీద్ కు అను నిత్యం ముస్లింలు ప్రార్థనల నిమిత్తం వస్తూ పోతుంటారు. అదే విధంగా మదర్ సా ఇదే మార్గంలో ఉండటంతో ఇక్కడికి రావా లన్నా , ఇక్కడి నుంచి బయటకు వెళ్ళాలన్నా మురికి నీటిలో నుంచే నడిచి వెళ్ళాల్సి వస్తుందని స్థానిక ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ప్రవహిస్తున్న డ్రైనేజీ నీటితో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా మని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంగా మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలకు నిలయంగా మారిందని, దీంతో డెంగ్యూ, మలేరియా తదితర రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశా రు. తీవ్రమైన డ్రైనేజీ సమస్యతో జీవనం కొనసాగిస్తున్నామని, తమ గోడును ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోయారు. ఏళ్ళ తరబడి అధికారులు, ప్రజాప్రతినిధులకు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించామ ని అయినా ఫలితం లేదన్నారు. మౌలాలి డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతున్నామని అటు ప్రజా ప్రతినిధులు, ఇటు వివిధ పార్టీల నాయకులు పోటీలు పడి గుక్క తిప్పుకోకుండా అభివృ ద్ధి జపం చేస్తున్నార్రు తప్పితే, వాస్తవానికి మా సాధుల్లా నగర్ కాలనీ చూస్తే వారు ఎంత అభివృద్ధి చేస్తున్నారో తెలిసి పోతుం దని, వారి పని తీరు పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారు. మా కాలనీకి అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తూ పోతున్నారు..మేము వినతి పత్రాలు ఇవ్వడమే కానీ, ఈ డ్రైనేజీ సమస్య పరిష్కారం కావడం లేదని, ఏళ్ల తరబడి ఎక్క డ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తమ స్వంత పనుల మీద ఉన్న శ్రద్ధ, కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించడంలో ఏ మాత్రం చూపడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇకనైనా డ్రైనేజీ సమస్యను శాశ్వతం గా పరిష్కారించాలని సాధుల్లాన గర్ వాసులు మహ్మద్ యసఫ్ ఖాన్, మహ్మద్ అబ్దుల్ బాయ్, మహ్మద్ అష్రఫ్ హుస్సేన్, మహ్మ ద్ జుబేర్, మహ్మద్ అబ్దుల్ రహీమ్, మహ్మద్ సల్మాన్, మహ్మద్ షకీర్ లు కోరారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వాటి నివారణకోసం తగిన చర్యలకోసం ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను సూచించారు. బుధవారం బహదూర్‌పురా మండలం పురానాపూల్,కిషన్‌బాగ్‌లోగల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె సందర్శించి, అక్కడి విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, ఇక్కడికివచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలను అందించాలన్నారు. స్టోర్స్‌లలో మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడుతూ అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహణపై వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆమె డ్రగ్ స్టోర్,ప్రసవాల గది, ఇన్ పేషంట్ వార్డు,ల్యాబ్‌లోని ఎక్స్ రే-ఈ.సి.జి., అల్ట్రా సౌండ్ సిస్టంలను తనిఖీచేసి, వైద్య సిబ్బందికి తగిన దిశా,నిర్దేశం చేశారు. అనంతరం ఆమె బహదూర్‌పురా మండల కార్యాలయంను సందర్శించి, వాట్సాప్ ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడి తహసీల్దార్ బాలశంకర్‌ను మండల కార్యాలయంలో ప్రజలకు అందజేస్తున్న సేవలు,ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ గురించి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ సాత్వికతో నేరుగా మాట్లాడి,ఆమెవద్దనున్న రిజిస్టర్‌ను పూర్తిగా పరిశీలించిన తర్వాత ఆమెనుంచి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. అక్కడినుంచి జిల్లా కలెక్టర్ మీ సేవ కేంద్రంను తనిఖీచేసి, రేషన్ కార్డుల యాడింగ్ విధానం,ఆదాయ,కుల,నివాస ధృవీకరణ,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్,పెన్షన్లు,వివిధ అంశాలకు సంబందించిన దరఖాస్తులను పంపించే విధానాన్ని పరిశీలించి, సంబంధిత శాఖలకు సత్వరమే పంపించాలన్నారు. ఈ పర్యటనలో డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,తహసీల్దార్ బాల శంకర్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్,సీనియర్ అసిస్టెంట్,ఆర్.ఐ. లు,వి.ఆర్.ఓ.లు,జూనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.డా. శశికళ,మెడికల్ ఆఫీసర్ బుష్రా అంజుమ్,ల్యాబ్ మేనేజర్ సంగీత,బహదూర్‌పురా మండల సిబ్బంది పాల్గొన్నారు.

# మార్వాడి వ్యాపారులకు మూడు విధానాల్లో బుద్ధి చెబుతాం

## • డాక్టర్ పిడమర్తి రవి హెచ్చరిక • తెలంగాణ బచావో మూమెంట్ ఉద్యమ సంఘం ఆవిర్భావం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మార్వాడిలు కొత్త షాపు పెడితే పగలగొడతామని తెలంగాణ బచావో మూమెంట్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన తెలంగాణ బచావో మూమెంట్ లో మార్వాడి గో బ్యాక్ ఉద్యమ సంఘం ఆవిర్భావ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశ వ్యాపారులు ఎవరైనా సరే కొత్త షాపు పెడితే దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇకముందు ఉద్యమం మూడు రూపాలలో ఉంటుందని వివరించారు. మొదటి దశలో కొత్త షాపులు పెట్టనివ్వం, రెండవ దశలో కల్తీ వస్తువులను పట్టుకొని శిక్షిస్తాం, మూడో దశలో ఉత్తర వ్యాపారస్తులు తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్ళిపోవాలి అనే నినాదంతో తెలంగాణ బచావో మూమెంట్ పనిచేస్తుందని అన్నారు. ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగిన తమకే, ఈ ప్రాంతాన్ని కల్తీమయం నుండి కాపాడుకునే బాధ్యత ఉందని అన్నారు. ఇప్పటినుంచి తెలంగాణలో మార్వాడీల ఆటలు సాగవని హెచ్చరించారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాస సత్యనారాయణ మాట్లాడుతూ.. మార్వాడీలు ఐఎస్ఐఎ తీవ్రవాదుల కంటే ప్రమాదకరమని అన్నారు. మార్వాడీలకు మానవత్వం ఉండదని కేవలం డబ్బు పిచ్చి మాత్రమే ఉంటుందని తెలిపారు. మార్వాడీలతో ఆర్యవైశ్యుల వ్యాపారాలపై దెబ్బ కొట్టి తెలంగాణ రాష్ట్రంలో ధో నెంబర్ దందా చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాథ్లావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కల్తీ మాయం చేస్తున్న మార్వాడీలు వెంటనే రాష్ట్రాన్ని కాలు చేసి గుజరాత్ రాజస్థాన్ వెళ్లిపోవాలని హెచ్చరిక చేశారు. జన జాగృతి పురం రాష్ట్ర అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా మార్వాడీలు మాట్లాడుతున్నారని అది తెలంగాణ సమాజం సహించదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జి,విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ చారి, నరసింహాచార్యులు,నాయిని బ్రహ్మ సంఘం నాయకులు నాగేష్, రియల్ ఎస్టేట్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, విశ్వంభరా చీఫ్ ఎడిటర్ దయాకర్, రాపోలు రాములు,ఓయూ జెఏసి డాక్టర్ ముత్యం గౌడ్, కేయూ జేఏసీ డాక్టర్ బుల్లికొండ వీరేందర్,పైసా ఉపేందర్, మహమ్మద్ రహీం నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు మిట్ట యాదయ్య, శ్రీనాథ్ రావు వద్దే,బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, గజ్జల మల్లికార్జున్, జెస్సి,మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నగర పారిశుద్ధ్యంపై జిహెచ్ఎంసి ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి :** పారిశుద్ధ్య కార్యక్రమాల పురోగతిని క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య డ్రైవ్ , వ్యర్థాల నిర్వాహణ, ప్రజారోగ్యం పెంపొందించే విధానాలను కమిషనర్ పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసేందుకు సానిటేషన్ బృందాలకు నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. జోనల్, సర్కిల్ అధికారులు ఉన్నతాధికారులు వర్షాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం రెండూ విడదీయరాని అంశాలని అన్నారు. నగరంలోని కాలనీల్లో పరిశుభ్రత నెలకొంటేనే నగర ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అందుకే ఆరోగ్యకరమైన నగర నిర్మాణమే లక్ష్యంగా మాన్సూన్ సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. నగరంలోని పౌరులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో క్రియాశీలక భాగస్వామ్యం అవుతూ... జీహెచ్ఎంసీ చేపట్టిన పారిశుద్ధ్య డ్రైవ్ కు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## సాంకేతిక రంగాన్ని భారత దేశానికి పరిచయం చేసిన నేత రాజీవ్ గాంధీ

**మొదటి పేజీ తరువాయి :** నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భం గా మైనంపల్లి, రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ అతి పిన్న వయస్సులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశ ఆర్థికాభివృద్ధి దిశగా అనేక సంస్కరణలు,విధానాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కు, మహిళలకు చట్ట సభలలో, స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అన్నారు. దేశానికి కంప్యూటర్ విద్యను పరిచయం చేసి సాంకేతికత విప్లవానికి శ్రీకారం చుట్టిన మహనేత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,జితేంద్ర నాథ్, మల్కాజిగిరి ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, మల్కాజిగిరి బి బ్లాక్ ప్రెసిడెంట్ టి.వెంకటేష్ యాదవ్, వర్కిం గ్ ప్రెసిడెంట్ బి.కె శీను, మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని,బి బ్లాక్ మహిళా అధ్య క్షురాలు ఆశ, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయ కులు చంద్ర శేఖర్, వెంకటేశ్వర్ రావు, భాగ్య రాణి, షేక్ జాన్ బీ, పద్మ, మదర్ బాయ్, ఫరూక్, షకీల్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, యూసుఫ్ బాయ్, యాది, అమిత్ భాయ్, నర్సింగ్ రావు, గడ్డం సత్తి, చుంకు శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ప్రభ తదితరులు పాల్గొన్నారు

## రామచంద్రరావుకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావుకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిటీ కార్యాలయంలో రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసిన లచ్చిరెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన పార్టీ సమీక్షా సమావేశ కార్యక్రమంలో లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీకి మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ పాల్గొని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశ అభ్యున్నతిలో రాజీవ్‌గాంధీ పాత్ర ఎనలేదని దన్నారు. సాంకేతిక విప్లవానికి నాంది పలికి ఆధునిక భారత దేశానికి బాటలు వేసిన ఘనత రాజీవ్‌గాంధీది అన్నారు.

# హై గ్రేడ్ లింఫోమాతో బాధపడుతున్న వ్యక్తికి పునరుజ్జీవనం

**- దిగ్విజయంగా బోన్ మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ - విజయవంతం చేసిన దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ వైద్యులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తుకారాం గేట్, మౌలాలి,సికింద్రాబాద్ కు చెందిన 58 ఏళ్ల వ్యక్తి గత 6 నెలలుగా శోషరస గ్రంథి వాపు (నొప్పిలేకుండా),జ్వరం,రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, అలసట, ఛాతీలో నొప్పి చర్మం పై దద్దుర్లు వంటి తదితర సమస్యలతో బాధపడుతున్నారు. తగిన చికిత్స కోసం కుటుంబ సభ్యులు వైద్యులను సంప్రదించగా అరుదైన "హై గ్రేడ్ నాన్ హాడ్కిన్ లింఫోమా" అనే క్యాన్సర్ తో బాధపడుతున్నారు.వెంటనే చికిత్స ప్రారంభించా లని లేకుంటే ప్రాణాలకే ప్రమాదం అని తెలిపారు. దీంతో హై గ్రేడ్ నాన్ హాడ్కిన్ లింఫోమా చికిత్స కోసం ప్రముఖ హాస్పిటల్ లో, ఆరు(6) సైకిళ్ల కీమోథెరపీ తీసుకున్నప్పటికీ, పేషెంట్ చికిత్సలో ఎలాంటి పురోగతి లేకపోవడం వ్యాధి మళ్ళీ ఎక్కువ కావడంతో, హైదరాబాద్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్, విద్యానగర్, గురించి తెలుసుకొన్న కుటుంబ సభ్యులు నేరుగా సంప్రదించారు. వారి కేసును పరిశీలించిన ప్రముఖ సర్జికల్ ఆంకాలజీ చికిత్స నిపుణులైన డా.యు.ఆజాద్ చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, సహచర వైద్య బృందం డా.విశాల్ టోకా,సీనియర్ కన్సల్టెంట్ మెడికల్, హెమటో ఆంకాలజిస్ట్ ఈ కేసు ను ఒక ఛాలెంజ్ గా పరిగణించి చికిత్స ను ప్రారంభించారు. డా.విశాల్ టోకా వారి మెడికల్ బృందం హై గ్రేడ్ నాన్ హాడ్కిన్ లింఫోమా చికిత్సపై ప్రణాళికాబద్ధంగా ముందుకు కదిలి ముందుగా మూడు (3) సైకిళ్ల హైడోస్ కెమోథెరపీ ఇవ్వడం పేషెంట్ చికిత్సకు బాగా స్పందిస్తుండడంతో ఆటోలోగస్ విధానం ద్వారా బోన్ మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ ని విజయవంతంగా పూర్తి చేశారు. వారు అందించిన చికిత్సానంతరం సేవలతో పేషెంట్ పూర్తి ఆరోగ్యంతో నెల రోజుల్లోనే హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు.ఈ సందర్భం గా డా.యు.ఆజాద్ చంద్రశేఖర్, డా.విశాల్ టోకా కేసు వివరాలను వెల్లడిస్తూ మల్టిపుల్ మైలోమా, తిరగబెట్టిన లింఫోమా క్యాన్సర్లను నిర్మూలించ డానికి దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ వైద్యులు,కీమోథెరపీల వలన క్యాన్సర్ కణాలతో పాటు శరీరంలో ఉన్న మూలకణాలు కూడా చనిపోతాయి. తిరిగి కణాల ఉత్పత్తిని పునరుద్ధరించడానికి భద్రపరచిన మూలకణాలను ఎక్కిస్తారు.అంటే ఈ విధానంలో వ్యక్తి మూల కణాలే తిరిగి అతని శరీరంలోకి చేరుతాయి. అన్ని సందర్భాల్లో ఇది సాధ్యం కాదు.వ్యక్తి ఎముక మూలుగ ఆరోగ్యకరమైనదిగా ఉండాలని తెలిపారు. ఎంతో సంక్లిష్టమైన ఈ చికిత్సను తమ బృందం విజయవంతంగా పూర్తి చేయడం పట్ల సంతోషంగా ఉందని,ఇలాంటి అరుదైన సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలను చాలా తక్కువ మందిలో చూస్తుంటామని, అందులోనూ పేషెంట్ యొక్క వయసు, కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిని పరిగణలోనికి తీసుకోని సాధ్యమైనంతవరకు తక్కువ ఖర్చుతో ఎక్కడ రాజీ లేకుండా చికిత్స అందించడం జరిగిందని చెప్పారు.ఈ సందర్భంగా, ఈ విజయంలో తమకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన వైద్యులు,నర్సింగ్ పారా మెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.పేషెంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ,ఎంతో నిరాశ చెందిన తమకు దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ వైద్యులు ముఖ్యంగా డా.యు.ఆజాద్ చంద్రశేఖర్, డా.విశాల్ టోకా ఎంతో నమ్మకం కలిగించి తిరిగి ఆశలు చిగురించేలా చేశారని చెప్పారు. ఎంతో నైపుణ్యంతో, నిబద్ధతతో విజయవంతంగా చికిత్స అందించించిన వైద్య బృందానికి, నర్సింగ్, ఇతర సిబ్బందికి ఎంతో ఋ పడి ఉన్నామని వారిని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ మెడికల్, హెమటో ఆంకాలజిస్ట్,డా. కిషోర్ చంద్ర కె, కన్సల్టెంట్ మెడికల్, హెమటో ఆంకాలజిస్ట్ డా.రాకేష్ శంకర్ గౌడ్ కె, క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, డా.రవి కుమార్ రెడ్డి ఎం, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డా.రాకేష్ కుమార్ బి, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డా.ఉల్లాస్, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డా. ఎన్. గౌతమి, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, డా.సమంత్, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్, రవీంద్రనాథ్ గరగ, సిఓఓ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.మధుసూదన్ రావు,మెడికల్ సూపరింటెండెంట్, శ్రీవల్లి, సెంటర్ హెడ్, లతో పాటు పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## బాధితున్ని ఆదుకోవాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 20): వర్షానికి ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం ఆలూర్ గ్రామ కార్యదర్శి స్వామిగౌడ్, జంగయ్య కోరారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కూలిపోయిన ఇల్లును పరిశీలించి బాధితుడు చన్గోముల్ పెంటయ్యను పరామర్శించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ ఆలూర్ గ్రామ కార్యదర్శి స్వామిగౌడ్, జంగయ్య మాట్లాడుతూ..... ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆలూర్ గ్రామానికి చెందిన అధికారులు స్పందించి బాధితుడికి ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

IN THE COURT OF THE HON'BLE
IV ADDL. SENIOR CIVIL JUDGE
RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR
O.S.No. 485 of 2025
Between:
Smt. Kondaveeti Anna Mary & others
...Plaintiffs
A N D
1.The Tahasildar, Hayathnagar Mandal, R.R.District
2.All Concerned ...Defendants
NOTICE
To:
All Concerned
Where as the above plaintiffs have filed the above suit for declaring them as only legal heirs ofLate Kondaveeti Joseph Patrick, in respect of the suit schedule of property i.e., All that piece and parcel of land bearing Plot No.135, in Survey No.27, admeasuring an area of 200 Sq. Yards, or 183.23 Sq. Mtrs., situated at KUNTLOOR Village, Hayathnagar Revenue Mandal, Under KUNTLOOR Grampanchayat, Ranga Reddy District, Registration Sub-District, S.R.O. HYDERABAD - EAST,and bounded by:-North :Plot No.134; South:Plot No.136;East:30 ft wide Road &West: Plot No. 142,and other Consequential reliefs as prayed in the said suit against the above defendants. If any person/persons having claim or any objection with regard to the above suit claim, he/she/they may appear before the above said Hon'ble court on 04-09-2025 at 10:30 AMin person/their advocate otherwise the above case will be heard and determined on the merits in your absence according of law.
BY Order of the Court
AKULA VENKATRAM, Advocate
H.No. 8-7-91/86/20A,
Hasthinapuram, Hyderabad- 79.
Mobile No. 9441742813

# ఇండ్ల నిర్మాణానికి అడ్డుపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ అయిన ఇళ్ల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోకుండా అడుపడుతున్న వ్యక్తులపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని నిరుపేదలకు న్యాయం చేయాలని గంగా జెమిని వెల్ఫేర్ సోసైటి బాధితులు అభ్యర్థించారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో సోసైటి ప్రధాన కార్యదర్శి మహ్మద్ హబీబ్ ఉద్దీన్, సభ్యులు మహ్మద్ నవాజుద్దీన్, మహ్మద్ ఇషార్, షేక్ మొయిన్ తదితరులు మాట్లాడారు. శంషాబాద్ మండలంలోని నక్కొండ గ్రామంలోని సర్వే నెంబరు 347/419లో గల భూమిని స్థాని కుడైన పెంటయ్య వద్ద రఫీక్ కొనుగోలు చేశారని తెలిపారు. ఆ భూమిలో రఫీక్ 150 ప్లాట్స్ తో వెంచర్ వేశాడన్నారు. ఈ వెంచర్లో 100 మందికి పైగా పేదలు 150 ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్లాట్స్ లో గతంలో కొంత మంది ఇళ్ళు నిర్మించుకోగా, ఇటీవల మరికొంతమంది నిర్మించుకునేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. ఈ మధ్య కాలంలో అక్కడ స్థలాల ధరలు పెరగడంతో మిగిలిన వారిని ఇళ్ళు కట్టుకోనియ్యకుండా పెంటయ్య, అతని సోదరులు అడ్డుపడుతున్నారని వారు ఆవేదన చెందారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు, డీఎస్పీ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తక్షణమే సీఎం జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు

# కాంపే శిల్పకు ఇంజనీరింగ్‌లో పిహెచ్‌డి పట్టా



చార్మినార్, మేజర్ న్యూస్: కాంపే నాగేశ్వర్ రావు, కాంపే రమా దేవి దంపతుల కుమార్తె డాక్టర్ కాంపే శిల్పకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంజనీరింగ్‌లో పిహెచ్‌డి పట్టా లభించింది. హైదరాబాద్‌లోని దూద్‌బౌలిలో పుట్టి పెరిగి ప్రస్తుతం బుద్వేల్‌లోని బృందావన్ కాలనీలో నివసిస్తున్న ఆమె ఈరోజు జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ %చ% ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ నుండి పిహెచ్‌డి పట్టా పొందారు, దీనికి ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మరియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ కూడా హాజరయ్యారు. "హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ఉపయోగించి ఈసీజీ డేటా నుండి ఆటోమేటిక్ అరిథ్మియా ప్రిడిక్షన్" అనే అంశంపై డాక్టర్ కాంపే శిల్ప కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ టి. ఆదిలక్ష్మి మార్గదర్శకత్వంలో తన పరిశోధనను కొనసాగించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

చార్మినార్, మేజర్ న్యూస్: రాజీవ్ గాంధీ సాధ్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను చారిత్రాత్మిక చార్మినార్ వద్ద నిర్వహించారు. రాజీవ్ గాంధీ సాధ్భావన పోల్ కి కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగురవేసి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పులమాల వేసి ఘన



నివాళ్లులర్పించారు. చారిత్రాత్మిక చార్మినార్ కి విచ్చేసిన పర్యాటకులకు పండ్లు పంచి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్మారక సమితి సభ్యులు మరియు బహదూర్పురా నియోజకవర్గం ఇంచార్జి పులిపాటి రాజేశ్ కుమార్, జి. ఆనంద్, వెంకటేష్ ముదిరాజ్, జి. దినేష్, ఓం ప్రకాష్ శర్మ, అబేద్ అలీ, మీర్ మహమ్మద్, వాదూద్, వాజిద్ ఖాన్, మనోహర్, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

IN THE COURT OF THE HON'BLE
III ADDL JUNIOR CIVIL JUDGE
CITY CIVIL COURT
AT HYDERABAD
O.S.No.2938 of 2025
Between:-
Gourishetty Sarojini and others
...Plaintiffs
A n d
The Tahsildhar, Nampally Mandal, Hyderabad District & Anr
...Defendants
Whereas my clients1) Gourishetty Sarojini, W/o: Late Gowrishetty Narsimha Rao, Aged about 66 years, Occu: Housewife, 2) Gourishetty Shravan Kumar, S/o: G Gangadhar, aged about 37 years, Occu: Business, 3) Gourishetty Goutham, S/o: G Gangadhar, aged about 31 years, Occu: Business, All are R/o: H.No.4-7-949, Esamiya Bazar, Hyderabadhas filed the above case for Declaration of legal heir to Late Gowrishetty Narsimha Rao.
The above case is posted on 23.09.2025. If anyone has objections in declaring my above said clients as legal heirs to Late Gowrishetty Narsimha Rao, you are hereby requested to appear on 23.09.2025 before Hon'ble III Additional Junior Civil Judge, City Civil Court at Hyderabad, at 10.30 am., in person or by an Advocate. In failure, the matter will be decided exparte in your absence.
By order of the court.
Karra V V S N Murthy
Advocate
# 402, 4th Floor, Orion Plaza, Road No.3, Banjara Hills, Hyderabad - 32
Cell No. 9441670405

IN THE COURT OF THE HON'BLE
PRINCIPAL JUNIOR CIVIL JUDGE
RANGA REDDY DISTRICT
AT HAYATHNAGAR
O.S.NO. 650 OF 2025
Between:
Lella Vijaya Mohan Rao ...Plaintiff
AND
Lella Vanajakshamma & others
...Defendants
To
All Concerned ...Defendant No.4
NOTICE
That the above named Plaintiff filed the above suit for declaration to declare him and Defendant Nos.1 & 2 as legal heirs of deceased Lella Sambasiva Rao, who died intestate on 05-11-2020, due to ill-health by leaving behind the Plaintiff and Defendant Nos.1 & 2 as his legal heirs and successors to succeed his estate against you and others before the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the above suit is posted on 04-09-2025 for objections. If any person/s he/she/they are having any objections he/she/they may appear before the Principal Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 04-09-2025 at 10:30 A.M. either in person through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of Land marked as Plot No.162 in Sy.No.579 and 592, admeasuring 300 sq. yards or equivalent to 250.83 sq. meters, situated at Pedda Amberpet village, Abdullapurmet (Previously Hayathnagar) Mandal, under Pedda Amberpet Municipality, Ranga Reddy District and bounded by: NORTH: Plot No.159: SOUTH: 30' wide Road EAST: Plot No.163, WEST: Plot No.161
(BY ORDER OF THE COURT)
(B. MADHANNA) Advocate,
Ibrahim patnam, Ranga Reddy District
Phone No.9951275450
Counsel for Plaintiff

సూర్య
www.suryaa.com
గురువారం
21 ఆగస్టు 2025

# విద్యుత్ ప్రమాద మృతుల కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి

● క్షతగాత్రులకు రూ "25 లక్షలు ఇవ్వాలి ● బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

● నిర్లక్ష్యపు అధికారులను సస్పెండ్ చేయాలి ● టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూకీ అలీ బాధ్యత రహిత ప్రకటనలు మానుకోవాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురై చనిపోయిన యువకుల కుటుంబాలకు 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రామంతపూర్ లో నిర్వహించిన శోభాయాత్ర లో విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు చనిపోవడం, పదుల సంఖ్యలో క్షతగాత్రులు కావడం.. అదేవిధంగా వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకువెళ్లే క్రమంలో విద్యుత్ తగిలి హైదరాబాద్ బాలాపూర్ పరిధిలో మరియు కామారెడ్డి జిల్లా పరిధిలో ముగ్గురు యువకులు చనిపోవడం తీవ్ర బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి హిందూ యువకులు పిట్టల్లా రాలిపోతుండటం విశ్వహిందూ పరిషత్ తట్టుకోలేకపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నాసీరకపు విద్యుత్తు తీగలు అమర్చడం, అదేవిధంగా చేతికి అంది ఎత్తులో ప్రమాదపు గంటికలు మోగించే విధంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయకపోవడం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కాబట్టి ఒక్కో బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించి, ఆ కుటుంబంలో ఓ యువకుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఆలీ ఫరూకి బాధ్యతారహితంగా మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. జరిగిన ప్రమాదాన్ని చిన్నదిగా చేసే ప్రయత్నం చేయడం హిందూ సమాజాన్ని చులకన చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసీరకపు తీగలు అమర్చి, వేలాడుతున్న తీగలను సరి చేయని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని, హిందువుల పండుగలపై చిన్నచూపు చూపడం ఏమాత్రం సరికాదని తీవ్రస్థాయిలో ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో హిందువుల పండుగలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ప్రస్తుతం వినాయక నవరాత్రి ఉత్సవాలు, దసరా నవరాత్రి వేడుకలు , దీపావళి , బతుకమ్మ సంబరాలు రానున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## భాజపా అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యములో ప్రజా సమస్యలపై ఆందోళన

నిజాంపేట్ మేజర్ న్యూస్ :బాచుపల్లి మండల పరిధి 17 వార్డు కౌసల్య కాలనీ వద్ద గత 15 రోజుల క్రితం ప్రధాన రోడ్డు మరమత్తుల కోసం రోడ్డును తవ్వి ఉంచడం వల్ల గత వారము నుండి కురిసిన వర్షానికి రోడ్లు నీటితో నిండిపోయి ప్రజల అవస్థలు పడుతున్నారని భాజపా అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యములో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2025లో హెచ్ఆర్డీసీ కార్యాలయంలో వినతి పత్రం ఇస్తే ఎండాకాలము ముగిసిన తర్వాత వర్ష కాలంలో రోడ్లు తవ్వడం కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకి అవగాహన రాహిత్యంగా కనిపిస్తుందన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో భాజపా ప్రజల పక్షాన నిలబడి నిరసన కార్యక్రమాలు చేపట్టిందని ఇప్పటికైనా కమిషనర్ స్పందించి కౌసల్య కాలనీ రోడ్లు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గుంతల మయంగా మారిన రోడ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ కమీషనర్ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు నారాయణ మూర్తి, గజ్జెల్లి సంతోష్ కుమార్, ఉప అధ్యక్షులు సురేష్, ఉదయ్,




విజయ్, కార్యదర్శి విజ్ఞాన్ రెడ్డి, కోశాధికారి ప్రహ్లాద్ సీనియర్ నాయకులు కాసాని సంతోష్, సాయి కృష్ణ రెడ్డి, రాపన్ కాశీ, వినీత్ రెడ్డి, ఐలయ్య, జమదగ్ని, రవీందర్ బీజేవైఎం అధ్యక్షులు భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొని ఆందోళన చేపట్టారు.

## చవితి సంబురంలో ఆధ్యాత్మిక విశేషాలు మాత్రమే కాదు అందుకు తగ్గట్టు జాగ్రత్తలు తీసుకోవాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగంటే చిన్నా, పెద్దా అందరికీ ఆనందమే. మండపాల అలంకరణలో వాడంతా కోలాహలం. వినాయకుడి ఊరేగింపులో ఊరంతా ఉత్సవం. నేత్రపర్వంగా సాగే చవితి సంబురంలో ఆధ్యాత్మిక విశేషాలు మాత్రమే కాదు అందుకు తగ్గట్టు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనిలో భాగంగా బుధవారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ గిరి వర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ ఆకుల సతీష్, కట్ట కుమార్ ఆధ్వర్యంలో వినాయక చతుర్థికి సంబందించి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధి వినాయక చతుర్థికి జిహెచ్ఎంసి, దుండిగల్ కొంపల్లి నిజాంపేట్ మున్సిపాలిటీలలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. అదేవిధంగా పోలీస్ అధికారులు మండపాల ఏర్పాట్లు విషయంలో ఇబ్బంది పెట్టరాదని, వినాయక నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కోరారు. డివిజన్ల వారిగా గత సంవత్సరం వినాయక చవితికి ఏర్పాట్లు విషయం జరిగిన ఇబ్బందులపై చర్చించి, హిందూలందర్నీ సంఘటితం చేయడమే కాకుండా, అన్ని మండపాలతో సమన్వయం చేసుకునే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ కన్వీనర్ బలరాం, సూరారం కన్వీనర్ శ్రీనాథ్ రమేష్, చింతల్ డివిజన్ కన్వీనర్ సూర్య భానుచందర్, కుత్బుల్లాపూర్ కో కన్వీనర్ రామ్, సుభాష్ నగర్ డివిజన్ కన్వీనర్ విగ్నేష్, రంగారెడ్డి నగర్ డివిజన్ కన్వీనర్ వేణు, జగద్గిరిగుట్ట కన్వీనర్ రాజు , రమేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ పవన్, నిజాంపేట్ కన్వీనర్ చక్రధర్, అరుణ్ రావు, సుబ్బారావు, కొంపల్లి మున్సిపాలిటీ కన్వీనర్ శివాజీ, సతీష్, సాగర్, మాధవి, దుండిగల్ మున్సిపల్ కన్వీనర్ ఆంజనేయులు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల యవతకు ఓటు హక్కు కల్పించిన నాయకలు రాజీవ్ గాంధీ

### – జయంతి వేడుకల్లో అంజన్‌కుమార్ యాదవ్

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. 21 సంవత్సరం ఉన్న నిబంధనను సడలించి 18 యేండ్ల యువతకు ఓటు హక్క కల్పించడంతో పాటు కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ రంగాలలో అనేక సంస్కరణలు తీసుకవచ్చి యువతియువకుల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజి ఎంపి అంజన్‌కుమార్ యాదవ్. భారత దేశ ఆరవ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి రోజును పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని ఏజి కాలనీ కూడలిలో జరిగిన వేడుకల్లో అంజన్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని రాజీవ్



గాంధీ విగ్రహానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఒక్కరిఒక్కరు తినిపించుకుంటు రాజీవ్ గాంధీ అమర్ రహే, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోసిన్ ఖురేషి , ఎర్ర కృష్ణ కుమార్. సర్దార్, ఖాజా పాష , శ్రీనివాస్, ఆకాష్ , జావిద్, జాహంగిర్, దీపక్, సుబ్రహ్మణ్యం, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. మాజి ప్రధాన మంత్రి స్వర్గియ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బోరబండ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బోరబండ చౌరస్తాలో జరిగిన జయంతి వేడుకల్లో స్థానిక కార్పొరేటర్, నగర మాజి డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిధిగా పాల్గొని రాజీవ్ గాంధీ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాబా మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పొటీ పడే విధంగా సంస్కరణలను తీసుకవచ్చి అన్ని రంగాల లో అభివృద్ధి పథంలో నిలబెట్టిన నాయకులు రాజీవ్ గాంధీ అని గుర్తు చేస్తు దేశం కోసం పదవులతో పాటు తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న సోనియా గాంధీ లాంటి కుటుంబం మనకు మార్గదర్శకంగా నిలువడం దేశ ప్రజలు చేసుకున్న పుణ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ బండారి, కాసుల మహేష్ గౌడ్, ఆనంద్, యాదయ్య, దేవేందర్, ఖయ్యుం, హిదాయత్, మున్న, శంకర్, బాలు యాదవ్, నరేష్ , చెన్నయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ శంకర్‌కు జాతీయ పురస్కారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బొగ్గులకుంటలో తెలంగాణ సారస్వత పరిషత్తులో అంతర్జాతీయ యువజన ఉత్సవాలను నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ.శంకర్ కి సామాజిక సేవా విభాగంలో జాతీయ సమైక్యత పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ విద్య, సామాజిక రంగంలో విశేషమైన కృషి చేస్తున్న కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ శంకర్ కు పురస్కారం లభించడం కళాశాలకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి సురేష్, అధ్యాపకులు డివి రావు, శ్రీకృష్ణ, హృదయరాజు, వీరారెడ్డి, కృష్ణ, నరేందర్ రెడ్డి, విద్యార్థులు ప్రొఫెసర్ శంకర్ కు అభినందనలు తెలిపారు.

## ప్రొఫెసర్ శంకర్‌కు జాతీయ పురస్కారం




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బొగ్గులకుంటలో తెలంగాణ సారస్వత పరిషత్తులో అంతర్జాతీయ యువజన ఉత్సవాలను నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ.శంకర్ కి సామాజిక సేవా విభాగంలో జాతీయ సమైక్యత పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ విద్య, సామాజిక రంగంలో విశేషమైన కృషి చేస్తున్న కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ శంకర్ కు పురస్కారం లభించడం కళాశాలకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి సురేష్, అధ్యాపకులు డివి రావు, శ్రీకృష్ణ, హృదయరాజు, వీరారెడ్డి, కృష్ణ, నరేందర్ రెడ్డి, విద్యార్థులు ప్రొఫెసర్ శంకర్ కు అభినందనలు తెలిపారు.

## సి.సి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధి దుర్గ భవాని నగర్ కాలనీ లో రూ.40 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ పనులను కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీ రహదారులను అధునాతన హంగులతో తీర్చిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు, చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, దుర్గ భవాని నగర్ కాలనీ అధ్యక్షులు ఎల్.రమేష్ రెడ్డి, ఏ.వెంకట్, జి.గజేంద్ర గౌడ్, శేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, కుమార్, శ్రీనివాస్ గౌడ్, బద్రీరావు, శశి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయుడు, సుమిత్ సింగ్, సంజయ్ గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మహ్మద్ ఇబ్రహీం (మఖ్బూల్ భాయ్)



అనిల్‌కుమార్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న మఖ్బూల్ భాయ్.

వెంగళరావునగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఇబ్రహీం (మఖ్బూల్ భాయ్) నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని మంగళవారం గాంధీ భవన్‌లో మహ్మద్ ఇబ్రహీంకు అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం (మఖ్బూల్ భాయ్) మాట్లాడుతూ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించినందుకు మల్లిఖార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు చాలా ఆనందంగా ఉందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మఖ్బూల్ భాయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మనోజ్ యాదవ్, పార్టీ నాయకులు ప్రవీణ్ యాదవ్, పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయడం స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ

## గీతం మూడు రోజుల అకడమిక్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభోత్సవంలో వక్తలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : రాయడం అనేది స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ అని, బలమైన రచనా నైపుణ్యాలు మానవీయ శాస్త్రాలలోనే కాకుండా నిర్వహణ (మేనేజ్మెంట్)లో కూడా చాలా ముఖ్యమైనవని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'ఆలోచనల నుంచి ప్రభావం వరకు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాలను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పరిశోధన, వృత్తిపరమైన కమ్యూనికేషన్లో రాణించడానికి కీలకమైన, నిర్మాణాత్మక, ప్రభావవంతమైన రచనలో విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని రూపొందించారు. గ్లాస్గో విశ్వవిద్యాలయానికి చెందిన సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మితాజా చక్రవర్తిబీ అజీమ్ ప్రేమ్ జీ వర్సిటీకి చెందిన మానవ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేతా రాణిబీ గీతం బెంగళూరుకు చెందిన భాషావేత్త డాక్టర్ నూపూర్ ఆషర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ముఖాముఖి ద్వారా ఇందులో పాల్గొనేవారు విమర్శనాత్మక పఠనం, ధ్వని వాదనలను వినిపించడం, పొందికగా రాయడంలో నైపుణ్యం సాధిస్తున్నారు. అంతేగాక, నోట్సు రాసుకునే పద్ధతులను మెరుగుపరచడం, రచన యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవడంపై కూడా దృష్టి పెడుతున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యశాల ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, మనం ఎందుకు, ఎలా వ్రాస్తాము, అందులో ఎదుర్కొంటున్న సవాళ్లు, రచనను రూపొందించే సమస్యలపై విద్యార్థులు ఆలోచించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎస్ హెచ్ఎస్ ఇన్-ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ టి.శామ్యూల్, మనం ఎలా చదువుతాము, ఎలా ఆలోచిస్తాము అనేదాని గురించి ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా మాట్లాడుతూ, నేటి విద్యార్థులు తమ రచనలను మెరుగుపరుచుకోవడానికి చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలపై ఆధారపడుతున్నారని, కానీ నిజమైన పరీక్ష వారు నిజంగా ఎంత అర్థం చేసుకుంటారు, స్వయంగా వ్యక్తీకరించే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆ వ్యక్తిగత నైపుణ్యాలకు పదును పెట్టడానికే ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా విద్యా రచన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యా రచన నిర్మాణం, స్పష్టతతో రాయడం సులభం కాదని, అయినప్పటికీ ఇది విద్యార్థులు, అధ్యాపకులు ఇద్దరికీ ఎంతో అవసరమని, ఇటువంటి చొరవలు విద్యా దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులలో ఒకరైన డాక్టర్ అమిత్ కుమార్ వక్తలను పరిచయం చేయగా, డాక్టర్ దేబద్రిత్తా చక్రవర్తి ఈ కార్యశాలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. కాగా, మొదటి ఏడాది యూజీ, పీజీ విద్యార్థులతో పాటు స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్ రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు కూడా ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు.

## స్వచ్ఛ డబ్బాలను చక్కగా దాచారు..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నగరం స్వచ్ఛత కోసం జిహెచ్ఎంసి అంద జేసిన డబ్బాలను నిరు పయోగంగా నారాయణగూడ బస్ స్టాప్ వెనక చక్కగా దాచి పెట్టారు. అవంతి కాలేజ్ బిల్డింగ్ కింద ఉన్న హెూండా షోరూం కి ఎదురుగా ఫుట్పాత్ పై ఏర్పాటు చేసిన స్వచ్ఛ డబ్బాలను, తొలగించి దాచిపెట్టిన తీరు పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ ఫుట్ పాత్ పై గణేష్ విగ్రహాల ఏర్పాటు కోసం డబ్బాలను తొలగించినట్లుగా పలువురు తెలిపారు. వీటి తొలగింపులో హెూండా షోరూం పాత్ర ఉండవచ్చుననే అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉండే ఎస్ ఎఫ్ ఏ .. ఈ విషయాన్ని ఇంతవరకు గుర్తించకపోవడం దురదృష్టకరం. స్వచ్ఛత కోసం ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఏలు తమ బాధ్యతలను మరచి, నిమ్మకు నీరెత్తినట్లుగా విధులను నిర్వహిస్తున్నట్లు ఈ ఘటనతో నిరూపితం అవుతుంది. వెంటనే జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగానికి చెందిన అధికారులు స్పందించి స్వచ్ఛ డబ్బాలను యధా స్థానంలో అమర్చాలని సూచించారు. వీటిని అక్రమంగా తొలగించిన వారిపై కూడా కట్టిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు మల్లేష్ డిమాండ్ చేశారు.

## సి.పి.ఐ మహాసభలకు తరలి వెళ్లిన మల్కాజిగిరి నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ మహారాజా ఫంక్షన్ లో బుధవారం ప్రారంభమైన సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహా సభకు మల్కాజిగిరి నుంచి సీపీఐ నాయకు లు తరలి వెళ్లారు. ఇందులో భాగంగా నిర్వ హించిన ' రెడ్ ఫ్లాగ్ మార్చ్' కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశ రథ్, మల్కాజిగిరి మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శులు కాసర్ల నాగరాజు, కె.అశోక్, సీనియర్ నాయ కులు పి.సత్యనారాయణ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బి.యాదగిరి, జే.రాము లు, బి.లింగం, ఎస్ కే అజీజ్, కె.ప్రభాకర్, ఎస్.యూసఫ్ లతో పాటు మరో 25 మంది పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, విద్యార్థులు వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. వర్షా కాలం దృష్ట్యా సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నేడు దుర్గా మల్లేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం



ఈనెల 21 వ తేదీ గురువారం మాస శివరాత్రి సందర్భంగా వెంగళరావునగర్‌లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని శ్రీ దుర్గా మల్లీశ్వర స్వామి వారికి ఉదయం ఆరున్నర గంటల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఉంటుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పూజాది కార్యక్రమాలు ఉంటాయని, అదేవిధంగా సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు దుర్గా మల్లీశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము జరుపబడుతుందని వారు వివరించారు. వెంగళరా వునగర్, మేజర్‌న్యూస్:

# ఉత్పత్తుల శ్రేణిని మెరుగుపరచడానికి మారికో మీషో మాల్‌తో భాగస్వామ్యం

అమీర్ పేట,మేజర్ న్యూస్: మీషో మాల్ మరియు మారికో ప్లాట్‌ఫామ్‌లో వ్యక్తిగత సంరక్షణ మరియు వెల్‌నెస్ బ్రాండ్‌లలో భాగస్వామ్యం కుదుర్చు కున్నాయి. ఈ అనుబంధంతో, పారాచూట్ అడ్వాన్స్‌డ్, పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబీ,లివోన్,కయా, బయో ఆయిల్ మరియు సెట్ వెట్ వంటి విశ్వసనీయ బ్రాండ్‌లు ఇప్పుడు టైర్–టు ప్లస్ మార్కెట్‌లలో, అంతకు మించి మీషో యొక్క మాస్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.భారతదేశం అంతటా గృహాలకు ఉత్పత్తులకు యాక్సెస్‌ను విస్తరించడంపై మీషో మరియు మారికో యొక్క విస్తృత దృష్టితో ఈ చర్య సరిపోయింది.ఈ పోర్ట్‌ఫోలియోను జోడించడం వల్ల మీషో మాల్‌లోని కీలక వర్గాలు,ముఖ్యంగా వ్యక్తిగత సంరక్షణ, ఆరోగ్యం మరియు వెల్‌నెస్‌ను మరింత బలోపేతం చేసింది.ప్రారంభించిన ఒక నెలలోనే,ఈ ప్లాట్‌ఫామ్ లక్నో, భోపాల్, కొచ్చి, సూరత్ మరియు గౌహతి వంటి అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల నుండి హెయిర్ సీరమ్‌లు,హెయిర్ ఆయిల్‌లు మరియు రోజువారీ వస్త్రధారణ నిత్యావసరాలు వంటి ఉత్పత్తులలో బలమైన ఆకర్షణను చూసింది.ముఖ్యంగా ఎక్కువ మంది కస్టమర్లు టైర్ టు ప్లస్ ప్రాంతాల నుండి వచ్చారు,ఇది మెట్రోలకు మించి సరసమైన ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది.ముందుకు సాగుతున్న మీషో,మరిన్ని బ్రాండ్‌లను ఆన్‌బోర్డ్ చేయడం,సరసమైన చిన్న ప్యాక్‌లు, క్యూరేటెడ్ కాంబోలను పరిచయం చేయడం మరియు దాని పోర్ట్‌ఫోలియోను విస్తరించడం ద్వారా మీషోలో తన ఉత్పత్తుల కలగలుపును విస్తరించాలని యోచిస్తోంది.టైర్ టు ప్లస్ మార్కెట్లలో మీషో యొక్క బలమైన ఉనికిని పెంచుకోవడం ద్వారా,బ్రాండ్ దాని పరిధిని మరింతగా పెంచుకోవడం భారతదేశం అంతటా విలువ-స్పృహ ఉన్న కుటుంబాలలో బలమైన ఔచిత్యాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రెంటాల కృష్ణయ్య ఆధ్వర్యంలో హయత్ నగర్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తిని వీరయ్య, హయత్ నగర్ డివిజనల్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గజ్జి శ్రీనివాస్, జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాతా రెడ్డి, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ మనోజ్ కుమార్, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున రావు, నాయకులు పాండు నాయక్, సీతారాం నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన టీఎన్జీవోస్ బోనాల సంబరాలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాదు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో టీఎన్జీవోస్ సెంట్రల్ ఫోరం హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం అత్యంత వేడుకగా జరిగిన ఈ ఉత్సవాలలో టీఎన్జీవోస్ నాయకులు అధికారులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ముఖ్య అతిథులుగా టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు ఎం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్, టీఎన్జీవోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె ఆర్ రాజ్ కుమార్, టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఈ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం భాస్కర్, ట్రెజరర్ ఎస్ డి ప్రేమ్ కుమార్ ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ లేఖ రాసిన టియుఎఫ్ నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏఐసిసి నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీకి బుధవారం లేఖ రాశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ రాసిన లేఖలను ఎల్బీనగర్ రింగ్ రోడ్ లోని జయశంకర్ సార్, శ్రీకాంత్ ఆచారి విగ్రహం వద్ద నివాళులు అర్పించి పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులు వేశారు. కార్యక్రమంలో టి యు ఎఫ్ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, కన్వీనర్ శ్యామల, జనవరి కన్వీనర్ భాను ప్రకాష్ రెడ్డి, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాజీవ్ గాంధీ దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ, యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని సాంకేతిక, విద్య, వైద్య రంగాలలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువత స్వశక్తితో ఎదుగుతూ, స్వయం సమృద్ధి సాధించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ త్రి మంకీస్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వేవ్ సెలూన్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి యజమానులు అన్నెం కృష్ణ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, చంద్ర శేఖర్, మధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మాజీ డిప్యూటీ మేయర్ ను, నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, నర్సింహా నాయక్, దత్తు జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు తిరుపతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# బృందావన్ కాలనీలో కార్పొరేటర్ సునీత యాదవ్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో బుధవారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి ఇక్కడ నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనుల ను ఆమె పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలను పాటించి, సాధ్య మైనంత త్వరగా పూర్తి చేసి, కాలనీవాసుల కు, వాహనదారులకు అందుబాటులోకి తీసు కుని రావాలని కాంట్రాక్టర్ ను, కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆదేశించారు.



# ఇద్దరు నార్కొటిక్ డ్రగ్ సరఫరాదారులను అరెస్టు చేసిన దోమలగూడ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దోమలగూడ పోలీసులు ఇద్దరు నార్కొటిక్ డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టుచేసి,వారినుంచి 18కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పావల్లి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మహరాష్ట్ర ఔరంగాబాద్‌లోని భీమ శక్తినగర్‌కు చెందిన కొమల్ సోమినాథ్ పవన్ (23),సాహిల్ మహేష్ సలుంకే (18) పరారీలోఉన్న విజయవాడకు చెందిన బాబులుకల్సి డ్రగ్స్‌ను అధిక ధరకు అమ్మి బాగా డబ్బులు సంపాదించవచ్చంటూ తగిన ప్రణాళికలు రచించారు. అందులో భాగంగా ఏ-1,ఏ-2లుకల్సి నగరానికి వచ్చి, ఇక్కడినుంచి విజయవాడకు వెళ్ళి,అక్కడనుంచి ఔరంగబాద్‌కు బస్‌ద్వారా డ్రగ్స్‌ను అధిక ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా, దోమలగూడ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు లిబర్టీ టి జంక్షన్ అంబేద్కర్ కాలనీవద్ద సూరజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్‌నుంచి గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులనుతమ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి 18 కిలోల డ్రై గంజాయిని,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో అదనపు డి.సి.పి. బి. ఆనంద్,గాంధీనగర్ డివిజన్ ఏ.సి.పి. ఏ. యాదగిరి,దోమల్‌గూడ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి,ఎస్.ఐ. కె.శ్రీనివాస్‌రెడ్డి,పి.సి.లు ఎస్. సాయికుమార్,మహ్మద్ ఖలీల్,జె.సతీష్‌కుమార్, ఆగా తాహెర్ అబ్బాస్, వి. దుర్గా భవాని, ఎస్.కె. అబ్దుల్ ఖాదర్ జిలానీలు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీల కొరకు ధర్నా




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం మల్టీ జోన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన తర్వాత మల్టీ జోన్-%×% ను 19 జిల్లాలతో మల్టీ జోన్-%××% ను 14 జిల్లాలతో ఏర్పాటు చేయడం జరిగింది .జిల్లా స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టును మల్టీ జోన్ స్థాయికి మార్చినారు.
2015 తర్వాత వివిధ కారణాలతో ఆగిపోయిన పదోన్నతులను 8 సవంత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత సెప్టెంబర్ 2023లో షెడ్యూల్ ప్రకటించి మెదటి సారిగా మల్టీ జోనల్ స్థాయిలో పదోన్నతులు నిర్వహించి సుమారు 2000 మంది ఉపాధ్యాయులకు మల్టీజోన్-%×% మరియు %××% లలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.నూతన మల్టీజోన్ వ్యవస్థ వల్ల జిల్లా స్థాయిలో సీనియారిటీ వ్యత్యాసం వలన ప్రమోషన్ పొందిన వారు,వారు పనిచేస్తున్న జిల్లాలు కాకుండా అప్పుడు బదిలీల తరువాత ఏర్పడిన మారుమూల ప్రాంతాల జిల్లాలకు కేటాయించబడి విధులు నిర్వహిస్తున్నారు,ఖమ్మం వరంగల్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలఉపాధ్యాయులు దాదాపు 720 మంది కామారెడ్డి మెదక్ ఆదిలాబాద్ కొమురం భీం ఆసిఫాబాద్ నిర్మల్ మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ జిల్లాలలో పనిచేస్తున్నారు.ప్రస్తుతం గత రెండు సవంత్సరాలుగా పదవీవిరమణ వలన ఏర్పడిన ఖాళీలు ప్రతి జిల్లాలో ఉన్నందున బదిలీలు నిర్వహిస్తే మల్టీజోన్ వ్యవస్థ వల్ల సుదూర ప్రాంతాలలో పనిచేస్తు ఆరోగ్య రీత్యా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రధానోపాధ్యాయులు వీరిలో వితంతువులు మరియు మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉండడం గమనార్హం వీరంతా గత నాలుగు దశాబ్దాలుగా విద్యాశాఖలో బదిలీలు నిర్వహించి తద్వారా ఉత్పన్నమైన ఖాళీలలో పదోన్నతులు ఇచ్చే సంప్రదాయాన్ని కొనసాగునుంచినచో కొంత మేరకు వారి కుటుంబాలకు దగ్గరగా పనిచేసి అవకాశం లభించి తద్వారా మానసిక ఒత్తిడికి గురికాకుండా పనిచేసే అవకాశం లభిస్తుంది.ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 902 ప్రధానోపాధ్యాయపోస్టులను పదిన్నతితో నింపాలని అధికారులు యోచిస్తున్నట్టు వార్త. గత 40 సంవత్సరాలుగా విద్యాశాఖలో బదిలీలు నిర్వహించి ప్రమోషన్ ఇచ్చే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయులు అన్ని ఉపాధ్యాయ సంఘాలు వినతి పత్రాల ద్వారా అధికారులను కోరి ఉన్నారు మొదటగా బదిలీ నిర్వహించి ఆ తదుపరి ప్రమోషన్స్ ఇవ్వాలని సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా చూడాలని అందుకే మొదటగా బదిలీలు నిర్వహించి తదనంతరం ప్రమోషన్స్ ఇవ్వాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు మొదటగా బదిలీ నిర్వహించి ప్రమోషన్స్ ఇవ్వాలని అధికారులను మంత్రులను పిసిసి అధ్యక్షులను ఉపాధ్యాయులు కోరి ఉన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు మా విజ్ఞప్తిని మన్నించి సమీక్షించి మొదటగా బదిలీలు నిర్వహించాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రాధేయపడుతున్నారు గత ప్రభుత్వం తెచ్చిన మల్టీజోన్ వ్యవస్థ వల్ల ఏర్పడిన అవస్థల నుండి విముక్తి కలిగించాలని అందుకే బదిలీలు నిర్వహించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు వినతి పత్రాల ద్వారా అధికారులను కోరి ఉన్నారు కావున మొదటగా బదిలీలు నిర్వహించి ఆ తదుపరి ప్రమోషన్స్ మోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయుచున్నారుధర్నా శిభిరాన్ని ఉద్దేశించి జీహెచ్ఎంఏ రాష్ట్ర కార్యదర్శి హేమచంద్రుడు టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకట్ ,ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు శ్రీనివాస్ లక్ష్మన్న %తీ%ప్రధానోపాధ్యాయులు కృష్ణ చారీ , బండారి మధు వేణుగోపాల్ రావు రత్నాకర్ రావు , మూర్తి , విష్ణు వర్ధన్ రెడ్డి ,దామోదర్ రెడ్డి సుమారు 200 మంది గెజిట్టెడ్ ప్రధానోపాధ్యాయులుపాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్స్‌లో ఉచిత రైనోప్లాస్టీ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ శిబిరం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ ఉచిత రైనోప్లాస్టీ (ముక్కుకు ప్లాస్టిక్ సర్జరీ) ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ శిబిరాన్ని నిర్వహించనుంది. ఈ శిబిరం ఆగస్టు 23న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కేర్ హాస్పిటల్స్ బంజారా హిల్స్ ఔట్‌పేషెంట్ సెంటర్, రోడ్ నంబర్ 10లో జరగనుంది. ఈ శిబిరాన్ని కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, ఇఎన్‌టి విభాగం హెడ్, చీఫ్ కన్సల్టెంట్ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ విష్ణు స్వరూప్ రెడ్డి పర్యవేక్షించనున్నారు. ఈ శిబిరంలో భాగంగా, పెద్దగా లేదా వెడల్పుగా ఉన్న ముక్కు, చిన్నగా లేదా వంకరగా ఉన్న ముక్కు, చదునైన ముక్కు, బయటకు పొడుచుకు కనిపించే చెవులు, ముఖంపై మచ్చలు, కనురెప్పల మడతలు, ముఖ బలహీనత వంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నిపుణులు ఉచితంగా పరీక్షలు, సంప్రదింపులు అందిస్తారు. అందుబాటులో ఉన్న చికిత్సా మార్గాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, సమస్యలకు పరిష్కారం కోరుకునే వారికి నిపుణుల వైద్య సలహా అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యం. ఈ ఉచిత శిబిరం గూర్చి, డాక్టర్ విష్ణు స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ, “ఈఎన్టి, ఫేషియల్ ప్లాస్టిక్ సమస్యలకు ముందుగానే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. సకాలంలో రోగాన్ని గుర్తించి సరైన చికిత్స చేయిస్తే, అది రోగి జీవితంలో పెద్ద మార్పు తీసుకువస్తుంది. కేవలం ఆరోగ్య సమస్యల పరిష్కారమే కాకుండా, రూపం మరియు ఆత్మవిశ్వాసానికి సంబంధించిన ఇబ్బందులు కూడా తగ్గుతాయని చెప్పారు. ఉచిత రిజిస్ట్రేషన్ మరియు మరింత సమాచారం కొరకు 9908354270 లో సంప్రదించండి.



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయల కొండ సునీల్ కుమార్ ఆధ్వ ర్యంలో చంపపేట్ డివిజన్ బైరామాల్ గూడ లో ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఈ పూరి బద్రీనాథ్ గుప్తా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, వెంకటేష్ ,యంజాల సురేష్ ,ఎడ్ల లక్ష్మణ్ యాదవ్, ఎరుకల విశ్వనాథ్ గౌడ్, నరసింహ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



నేడు శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో 2025-2026 సం.నకు గాను కొబ్బరి చిప్పలు సేకరించుకొనుట, పార్కింగ్ నిర్వహణ మరియు అమ్మవారి చీరెల సేకరణ హక్కులకు దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి,చైర్మన్, ధర్మకర్తల సమక్షములో ఉ.11.30 ని.లకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలము ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## బాలల నాట్యం మనోహరం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మోహన్ ట్రస్ట్ పి.మోహన్ కుమార్ గాంధి ఆధ్వర్యంలో కల్చరల్ ఈవెంట్ త్యాగ రాయ గానసభలో జరిగింది.నాట్య గురువు లలిత శిష్యులు క్లాసికల్ డాన్స్ చేశారు.ఎన్.హిమాని కే.వన్షిక పీ.దీక్షా సౌమ్య అనన్య శ్రీ టీ. రితిషా ...బాలల నాట్యం మనోహరంగా సాగింది.ఈ సందర్భంగాపలువురు ప్రతిభావంతులకుసేవాపురస్కారాలను ప్రధానం చేశారు.

## దస్కారి హాథ్ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో - భారతీయ కళా సంప్రదాయాలకు ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ రోడ్ నేం.12 లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో “దస్కారి హాథ్ హ్యాండ్లూమ్ %ఎ% హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో” ఘనంగా ప్రారంభమైంది. భారతీయ వైవిధ్యభరిత సంస్కృతిని ప్రతిబింబిస్తూ దేశం నలుమూలల నుండి వచ్చిన నేత కార్మికులు, చేనేతలు భారతీయ సంప్రదాయ కళా నైపుణ్యాల ఔన్నత్యం ఒకే వేదికపై తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఈ వస్త్ర ప్రదర్శనను సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నాలి సుధారాణి మరియు నిర్వాహకురాలు సమీన్ షా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు, గ్రామీణ కళాకారులను నేరుగా కొనుగోలుదారులతో కలిపే ఈ వేదిక, వారి జీవనోపాధిని కాపాడటమే కాకుండా భారతీయ కళలను సంరక్షించడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా సమీన్ షా మాట్లాడుతూ %-% “దస్కారి హాథ్ తొలిసారిగా హైదరాబాద్ నగరంలో ఎగ్జిబిషన్-కమ్-సేల్ ను నిర్వహిస్తోంది. భారతదేశంలోని వివిధ గ్రామీణ ప్రాంతాల నేత కార్మికులు మరియు విధవరాలుల జీవనోపాధి కోసం ‘దస్కారి హాథ్’ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోంది. ఇదే విధమైన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వారణాసి ఘాట్ల నుండి బీహార్ గ్రామాల వరకు, బెంగాల్ నుండి తమిళనాడు వరకు, అసోం పర్వతాలు నుండి రాజస్థాన్ ఎడారుల వరకు %-% 30 కంటే ఎక్కువ రకాల పట్టు వస్త్రాలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నారు. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం నేరుగా నేసే వాళ్ల కుటుంబాలకు చేరుతుంది. కళింగ కల్చరల్ సెంటర్, బంజారాహిల్స్‌లో జరుగుతున్న దస్కారి హాట్ ఆగస్టు 20 నుంచి 25 వరకు సౌందర్యం మరియు విలాసవంతమైన హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్స్‌ను అనుభవించండి. 60కి పైగా స్టాళ్లలో పట్టు, సిల్క్, కాటన్, జాంధానీ మరెన్నో ప్రత్యేకమైన వస్త్రాలను భారతదేశం నలుమూలల నుండి పొందవచ్చు. ప్రతి స్టాల్ ఒక ప్రత్యేక రాష్ట్రపు కళా సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ ప్రదర్శనలో పాల్గొని భారతీయ సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించండి” అని తెలిపారు.ఈ ఎగ్జిబిషన్ ఆగస్టు 25 వరకు కొనసాగుతుంది.

## సఫిల్ గూడ చెరువుకి ‘వినాయక సాగర్’గా నామకరణం చేయాలి: కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ చెరువుకి ‘వినాయక సాగర్’ అని నామకరణం చేయా లని కోరుతూ కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ సీ కర్ణన్ ను విన తిపత్రం సమర్పించారు. తన ప్రతిపాదనను, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎజెండాలో పెట్టి ఆమోద ముద్ర వేయాలని ఈ సందర్భం గా కార్పొరేటర్ కోరారు.



## పాటల హెూరు..!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాలి వానలో వాన నీటి లో పడవ పయనం...అంటూ సీనియర్ సింగర్ సుబ్బిరెడ్డి పాట పాడారు.సుమతి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.విద్యాసాగర్ భాషా రుక్మిణి సీతారామారావు సీత మధుర వాణి సంపత్ భువన ప్రభావతి రమాదేవి పాటలు పాడారు.సంస్థ అధ్యక్షులు విద్యాసాగర్ సింగర్ అరుణ ఈ విభావరిని సమ న్వయం చేశారు.వంశీరామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సింగర్స్ ను అభినందించారు.

## హనుమాన్ నగర్ శ్మశాన వాటిక స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

### హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మహేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో రోడ్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మహేష్ యాదవ్ కోరారు. బుధవారం ఆయన, ఈ విషయమై మల్కాజి గిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, హనుమాన్ నగర్ శ్మశాన వాటిక స్థలం రోజు రోజుకు అన్యాక్రాంతమవుతుందని తెలిపా రు. శ్మశాన వాటికి స్థలం పరిసరాలలో ఇటీవ ల కాలంలో కొందరు రోడ్ ను ఆక్రమించి నిర్మా ణాలు చేపడుతున్నారని చెప్పారు. ప్రధానం గా ఇంటి నెంబర్ 43-178 తో పాటు దాని పక్కనున్న నిర్మాణాలు కూడా రోడ్ ఆక్రమణ జరిగాయన్నారు. శ్మశానవాటికలో రోడ్ ఆక్రమణలను ఆరంభంలోనే అడ్డుకట్ట వేయా లని, దీని పరిరక్షణకు అధికారులు సహకరిం చాలని ఆయన కోరారు. ఇకనైనా రోడ్డు ఆక్ర మణలపై మల్కాజిగిరి సర్కిల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మహేష్ యాదవ్ కోరారు.

# శాంతియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి

## సీపీ అవినాష్ మొహంతి



మాదాపూర్,మేజర్ న్యూస్ : గణేశ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావారణంలో పూర్తి చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి సూచించారు. బుధవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కార్యాల యంలో అన్ని విభాగాల అధికారులు, మండపాల నిర్వాహకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ అధికారులతో సీపీ అవినాష్ మొహంతి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 27న గణేశ్



చవితి.. సెప్టెంబర్ 5 న మిలాద్ ఉన్ నబీ.. 6న గణేశ్ నిమజ్జనం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల న్నారు. గతేడాది 13,472 గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేశారని సీపీ తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గణేశ్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని సీపీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.పీఓపీతో చేసిన విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. నాణ్యమైన విద్యుత్ వైర్లతో ప్రమాదాలకు తావు లేకుండా నిపుణులైన వారితో విద్యుత్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్యూ లైన్లు.. పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. విగ్రహాలు చివరి రోజే కాకుండా 3, 5,7వ రోజులల్లో నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు. ఇతర మతాలకు చెందిన కట్టడాలు ఉన్న చోట జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు లేకుండా చూసుకోవాలి స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి సమస్యలు సృష్టించవద్దన్నారు. డ్రోన్లు, ట్కప్లెయింగ్ కెమెరాలు నిషేధమని, బలవంతపు చందాలు వసూలు చేయవద్దన్నారు.నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వల న్నారు. అనవసరమైన విషయా లను అత్యుత్సాహ ంతో సోషల్ మీడియాలలో యువత పోస్ట్ చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో కోఆర్డినేట్ మీటింగ్ నిర్వహించాలన్నారు. 108, మెడికల్ క్యాంపులను ఏర్పాటు వైద్యాధికారులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌బీ మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా రెవెన్యూ ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్‌బీ రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖ జిల్లా అగ్నిమాపక అధికారి ఖాజా కరీముల్లాబీ ఆర్ అండ్ బి జిల్లా అగ్నిమాపక శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పూనమ్‌బీ ఆర్ అండ్ బి జిల్లా రవాణా శాఖ ఆర్టీఏ జిల్లా హమీద్‌బీ టిజిఎస్ పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ రంగారెడ్డి జోన్ పాండియాబీ హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి జోన్ డిఇఎం రాజేంద్రనగర్ ఖాజా జవార్ అలీబీ మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ మల్లేశ్వరి మరియు జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి, రవాణా శాఖ హెచ్ఎం డబ్ల్యుఎస్ఎస్బి, రెవెన్యూ, టిజిఎస్ పిడిసిఎల్ సీని యర్ అధికారులు పాల్గొన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి (BGUS) ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశిధర్, BGUS కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, %దీ+ఖూ% కార్యదర్శి రమేష్, BGUS అసెంబ్లీ కన్వీనర్లు శ్రీధర్, ప్రీతం, గిరివర్ధన్, బుచ్చిరెడ్డి తదితలు పాల్గొన్నారు.

# కుక్కల న్యూసెన్స్‌కు చెక్ పెట్టిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వీధి కుక్కల న్యూసెన్స్ కు హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి ఉద్యోగుల సహకారంతో బుధవారం చెక్ పెట్టారు . డివిజన్లో వీధి కుక్కలు ఎక్కువ గా ఉన్నాయని ఇటీవల స్థానికులు నుంచి కార్పొరేటర్ ఆఫీస్ కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి వెహికల్ ను డివిజన్ కు తెప్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ దగ్గరుండి స్ట్రీట్ నెంబర్ 1, 2, 3, 4 ఇతర ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టించారు.అనంతరం వాటికి వ్యాక్సిన్ చేసి ఎక్కడైనా సురక్షిత ప్రాంతాల్లో వదలాలని ఆయన అధికారులను కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని సత్కరించి గాంధీజీ జ్ఞాపికను అందజేసిన చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు గాంధీ జయంతిని పురస్కరిం చుకుని తెలం గాణ రాష్ట్రంలో గాంధీజీ జీవిత చరి త్రకు సంబంధించి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రజల్లోకివెళ్ళి తగిన ప్రచారం, అవగా హన కార్యక్రమాలను నిర్వహిం చేందుకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ–గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్‌ల ఆధ్వర్యంలో తగిన కార్యక్రమాలను చేపడుతున్నట్లు చైర్మన్ డా. గున్న రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ–గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని చైర్మన్ డా. గున్నా రాజేందర్‌రెడ్డి ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, గాంధీజీ జ్ఞాపికను అందజేశారు. అనంతరం చైర్మన్ డా. గున్న రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది గాంధీ జయంతి వేడుకలను కేవలం నగరంలోని బాపూఘాట్‌లోనే గాకుండా తెలంగాణ రాష్ట్రం అంతటా పెద్ద ఏత్తున వేడుకలు నిర్వహించాలని, గాంధీజీ బోధించిన సత్యం,అహింస,సామాజీక సామ రస్య సూత్రాలను ప్రజలకు క్లుప్తంగా వివరించాలన్నారు. గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంతో ప్రతిష్టాత్మకంగా అనుసంధాని ంచబడతాయని, మహాత్మాగాంధీ శాంతి సమానత్వం అనే దార్శనికతనుంచి తగిన ప్రేరణ పొందిన వివిధ సామాజీక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను తగిన అవగాహన ,ప్రచార ంలో యువత,ప్రజలు చురుకుగా కార్యక్రమంలో పాల్గొనేం దుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విస్తృతంగా ప్రచారం చేయవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. యూనాల ప్రభాకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్,పొలిటికల్ మీడియా చైర్మన్ విద్యాల సంజయ్‌కుమార్,కార్యవర్గ సభ్యులు నక్కా మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల్లో ప్రజలు వివేకాన్ని చూపాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు వివేకంతో ఆలోచిస్తూ శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సుల్తాన్ బజార్ డివిజన్ ఏసిపి కె మట్టయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం కింగ్ కోఠి లోని ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వివిధ పార్టీల నాయకులు, పీస్ కమిటీల సభ్యులు, యువజన సంఘాలు, పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నారాయణగూడ, సుల్తాన్ బజార్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ స్టేషన్లకు చెందిన ఇన్స్పెక్టర్ లతో కలిసి ఏసీబీ మాట్లాడారు. భిన్న సంస్కృతులు ఉండే ఈ ప్రాంతంలో ప్రజలంతా కలిసి వినాయకుడికి పూజలు జరుపుకోవాలని కోరారు. నగరంలో అతిపెద్ద పండగగా, పేరు ఉన్న వినాయక చవితికి మచ్చ లేకుండా ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. మండపాల ఏర్పాటుకి తప్పనిసరిగా పోలీసు వారు అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అధికారులు సూచించిన ప్రకారం ఫైర్ కు సంబంధించిన ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. విద్యుత్ కనెక్షన్లకు సైతం అధికారులతో మాట్లాడాలని కోరారు. నిబంధన ప్రకారం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకొని సంతోషకరమైన వాతావరణంలో పండగను ముగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిపార్ట్మెంట్ క చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంఐఎం ఎమ్మెల్యే మోబిన్

చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బహదూర్పురా శాసనసభ్యులు మోబిన్ కోరారు, బుధవారం పాతబస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కార్పొరేటర్ హుస్సేనీ పాషా తో కలిసి అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 లక్షల రూపాయల చెక్కులను 35 మంది అర్హులైన వారికి అందజేసినట్లు ఆయన తెలిపారు బహదూర్పురా నియోజకవర్గ ప్రాంత వాసులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అనారోగ్య కారణాలు మరియు వివిధ రోగాలతో బాధపడుతున్న వారి క వైద్య పరీక్షల నిమిత్తం దరఖాస్తు చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులు మంజూరైనట్లు ఆయన తెలిపారు ఇదే కాకుండా



రేషన్ కార్డులు పింఛన్లు, వృద్ధాప్య వీడియో పెన్షన్లతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమావేశం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, సామాజిక సమరసత వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సీ కులాలు, సంచార తెగల ఆత్మీయ సమావేశం నగరంలోని గీతా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో భాగ్యనగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన 21 కులాలకు చెందిన 55 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతి కులం నుండి ఒకరిని సన్మానించారు."మనం అందరం ఎస్సీలము, సోదరులము అన్న భావనతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన 75 ఏళ్లలో అభివృద్ధి ఫలాలు అన్ని ఎస్సీ కులాలకు సమానంగా అందలేదు. అందువల్ల మనమందరం కలసి మెలసి పనిచేయాలి. రాజకీయాలు అవసరమే కానీ, అవి ఒక్కటే మార్గమైతే ప్రజలను విడదీస్తాయి. ప్రజలను నిజంగా కలిపేది ధర్మం, సంస్కృతి" అని జాతీయ కన్వీనర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ జీ తన ప్రసంగంలో అన్నారు.తదుపరి చర్చా సమావేశాన్ని తెలంగాణ కన్వీనర్ అప్పాల ప్రసాద్ నిర్వహించారు. "వివిధ ఎస్సీ కులాల మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయో ఒకసారి సమీక్షించుకోవాలి. పరస్పర సద్భావం, సోదరభావం పెరగడానికి మనం చేయగలిగిన పనులపై చర్చ జరగాలి" అని ఆయన సూచించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ, "మనం ఎస్సీలమే కాదు, హిందువులమూ. అరుంధతి మాత అందరికీ ఆదర్శం. వివాహానంతరం అన్ని కులాలవారు వశిష్ట-అరుంధతి నక్షత్రాలను దర్శిస్తారు. అలాగే 17వ శతాబ్దంలో శివగంగకోట వద్ద ఆంగ్లేయులపై పోరాడి వీర మరణం పొందిన కుయిలి అనే ఎస్సీ యువతి చరిత్రలో నిలిచిపోయింది" అని గుర్తుచేశారు.భాగ్యరెడ్డి వర్మ మనువడు అజయ్ గౌతమ్ దంపతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, వర్మగారి సేవా కార్యక్రమాలను స్మరించారు.సమావేశ నిర్వాహణను డాక్టర్ వెంకట నరసయ్య (సీనియర్ శాస్త్రవేత్త, %××జు%) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మారేడు మోహన్, సమరసత తెలంగాణ సహ కన్వీనర్ వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి, తెలంగాణ సంచార తెగల సంఘం ప్రతినిధులు, కొంపల్లి అరవింద్, ప్రతాప్, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్, బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైవర్ ఒపల్ సుచటా చువాంగ్స్రి

**- సుధా రెడ్డి ఫౌండేషన్ "పింక్ పవర్ రన్ 2.0"లో భాగస్వామ్యం**

హైదరాబాద్,మేజర్ న్యూస్: సుధా రెడ్డి ఫౌండేషన్, మెయిల్ ఫౌండేషన్‌తో కలిసి, బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, నిధులు సమీకరించేందుకు రూపొందించిన "పింక్ పవర్ రన్" రెండో ఎడిషన్‌ను ప్రారంభించింది. ఈ సమాచారం నేడు ట్రైడెంట్ హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడైంది. ఈ సంవత్సరం రన్ "స్ట్రిడ్ అండ్ షైన్" అనే ప్రేరణాత్మక థీమ్‌తో జరగనుంది. ఇది ప్రతి అడుగు ధైర్యం, ఆశ, మరియు సహనానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరి అడుగు మార్పుకు నాంది అవుతుందని తెలియజేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిస్ వరల్డ్ 2025 ఒపల్ సుచటా చువాంగ్స్రి (బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైవర్), మిస్ ఆసియా 2025 క్రిష్ణా గ్రావిడేజ్ హాజరయ్యారు. సెప్టెంబర్ 28, 2025న నెక్లెస్ రోడ్‌లో జరగనున్న ఈ రన్‌లో వేలాది మంది పాల్గొని నగరాన్ని పింక్ రంగులో ముంచెత్తనున్నారు. ఒక రన్ మాత్రమే కాదు %-% ఒక ఉద్యమం

పింక్ పవర్ రన్ కేవలం మరథాన్ మాత్రమే కాదు, ఇది బ్రెస్ట్ క్యాన్సర్ వ్యతిరేకంగా ఒక సమైక్య ఉద్యమం. ఇది ప్రారంభ దశలోనే గుర్తింపు అవసరమని ప్రచారం చేస్తూ, నిరంతర ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను గుర్తు



చేస్తుంది. ఈ ఏడాది 10కే, 5కే, 3కే కేటగిరీలలో రన్‌లు నిర్వహించబడతాయి. ప్రత్యేకతగా గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు కూడా ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా, ఆరోగ్య అవగాహనను గ్రామీణ స్థాయికి చేర్చనున్నారు. సుధా రెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి సుధా రెడ్డి మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ప్రతి మహిళకు మన బాధ్యత. పింక్ పవర్ రన్ ద్వారా సమాజంలోని ప్రతి వర్గం మహిళలకు %-% కార్పొరేట్ స్థాయి నుంచి దూర గ్రామాల వరకు %-% 'ఎర్లీ డిటెక్షన్ లైఫ్ సేవ్స్' అనే సందేశాన్ని చేర్చడమే మా లక్ష్యం. మిస్ వరల్డ్, మిస్ ఆసియా మద్దతు ఈ ఉద్యమాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత బలంగా నిలబెడుతుంది.



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫెల్ కాలనీ లో రూ 3 లక్షలతో చేపడుతున్న పార్క్ సుందరీకరణ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఓం రాజ్, వివేక్, నాగార్జున,చంద్రకళ, ప్రవీణ్ కుమార్, శర్మ,జగన్మోహన్,సోమయ్య,భాను ప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## మేఘాల పందిరిలోన మెరిసింది మెరుపే!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నాడు నేడు పాటల సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో నిర్వహించారు.రామ్మూర్తి కే.రవిమన్యు నీలకంఠం సాయికుమార్ డా. టీ. ఉషశ్రీ కే.వర్ధిని వీ ఎస్ సుందర్ రావు ఎం. వీ సుబ్రాహ్మణ్యం సీహెచ్ మూర్తి సరోజనమ్మ మధురంగా పాటలు పాడారు. గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ అధినేత టి. గోవింద్ రావు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. వర్ధిని గాయత్రి హరివిమల పద్మారాణి దయాకర్ రావు యాదగిరి సినీ గీతాలను ఆలపించారు.

## డాక్టర్‌ఎలిపి రత్న ప్రసాద్ తెలుగు తేజం అవార్డుకు ఎంపిక....!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కళారత్న కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని తెలుగు భాషా వ్యవహారిక పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు గారి జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పురస్కారానికి హైదరాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వ సిటి జూనియర్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ ని ఈ అవార్డుకు ఎంపికైనట్లు ఆహ్వానం పంపించారు ఈ నెల 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా నరసరావుపేటలో తెలుగు సాహితీ సంబరాల్లో తెలుగు తేజం జాతీయ అవార్డు ప్రధానం చేయనున్నారు..ఈమేరకు రత్న ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

## భారీగా బిఆర్‌ఎస్‌లో కాంగ్రెస్ నాయకులు చేరిక..



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 20): కాంగ్రెస్‌లో విసుగుతో బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో మహే శ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మరియు రాష్ట్ర యువ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి సమక్షంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటి సినియర్ నాయకులు మహమ్మద్ దస్తగిరి, మణికొండ కాంగ్రెస్ పార్టీ మైనారిటి విభాగం జాయింట్ కార్యదర్శి మహమ్మద్ మోసిన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మోహమ్మద్ రియాన్ మహమ్మద్‌పాయాస్ తదితరులను కండువాకప్పి బిఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు స్కాలర్ షిప్! !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గ్రాన్యూల్స్ ఇండియా సీ ఎస్ బీ- ఐ ఏ ఎస్‌అకాడమీ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నుండి సివిల్ సర్వీస్ ఆశావహులను పెంపొందించే విద్యా స్కాలర్‌షిప్‌ల కార్యక్రమాన్ని ప్రారంభించింది.అశోక్ నగర్ హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, నేడు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి సివిల్ సర్వీస్ అభ్యర్థులకు సమగ్ర ఆర్థిక సహాయాన్ని అందించే గ్రాన్యూల్స్ విద్యా స్కాలర్‌షిప్‌ల కార్యక్రమాన్ని ప్రారంభించింది.ప్రతి స్కాలర్‌షిప్ గ్రహీతకు ఒక సంవత్సరం పాటు ఆర్థిక సహాయం అందుతుంది, అలాగే భవిష్యత్ పరిపాలనా నాయకుల పెంపకానికి మద్దతుగా అవసరమైన అధ్యయన తల్లులు మరియు మార్గదర్శకత్వం కూడా లభిస్తుంది.గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ఉమా చిగురుపాటి మరియు సీ ఎస్ బీ - ఐ ఏ ఎస్ అకాడమీ డైరెక్టర్ బాల లత సమక్షంలో హైదరాబాద్‌లోని అకాడమీలో స్కాలర్‌షిప్ ప్రకటన కార్యక్రమం జరిగింది.గ్రాన్యూల్స్ విద్యా స్కాలర్‌షిప్ కార్యక్రమం విద్య పట్ల కంపెనీ యొక్క సీఈ ఎస్ ఆర్- నిబద్ధత యొక్క విస్తరణను సూచిస్తుంది. ఈ చొరవ నెలవారీ ఆర్థిక సహాయం, అధ్యయన సామగ్రి, ఉచిత మార్గదర్శకత్వం మరియు అకాడమీ ద్వారా అంకితమైన మార్గదర్శకత్వం వంటి సమగ్ర మద్దతును అందిస్తుంది, ఇది పౌర సేవల తయారీలో రాణించడానికి ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది,

స్కాలర్‌షిప్ గ్రహీతలను మెరిట్ టెస్ట్, వ్యక్తిగత ఇంటర్వ్యూ మరియు ఆర్థిక నేపథ్య ధృవీకరణతో కూడిన మూడు దశల ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు, అర్హులైన అభ్యర్థుల క్రమబద్ధమైన మరియు పారదర్శక ఎంపికను నిర్ధారిస్తారు.

ఈ కార్యక్రమ నిర్మాణం సన్నాహక ప్రయాణం అంతటా సమగ్ర మద్దతును నిర్ధారిస్తుంది. నెలవారీ ఆర్థిక సహాయానికి అదనంగా, లబ్ధిదారులకు అకాడమీ యొక్క సమగ్ర అధ్యయన వనరులు, అనుభవజ్ఞులైన అధ్యాపక మార్గదర్శకత్వం, మాక్ పరీక్షలు మరియు ఇంటర్వ్యూ తయారీ మద్దతు లభిస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ విధానం సివిల్ సర్వీసెస్ తయారీ యొక్క బహుళ కోణాలను పరిష్కరిస్తుంది, స్కాలర్‌షిప్ గ్రహీతలకు విజయ సంభావ్యతను పెంచుతుంది. 20మంది అభ్యర్థులకు స్కాలర్షిప్ అందించారు.

## జియోటస్ పర్పెచువల్ ఫ్యూచర్స్ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజ్ జియోటస్ కొత్తగా పర్పెచువల్ ఫ్యూచర్స్ ను ప్రారంభించింది. ఈ సౌకర్యం ప్రస్తుతం ప్లాట్‌ఫాంలో ఉన్న 12 లక్షల మంది ఇన్వెస్టర్లకు అందుబాటులోకి రానుంది. క్రిప్టో ఇన్వెస్టర్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విభిన్న ఉత్పత్తులను అందిస్తున్న జియోటస్, ఇప్పుడు ఫ్యూచర్స్ ట్రేడింగ్ లో కూడా కొత్త అధ్యాయం ప్రారంభించనుంది. ప్రారంభ ఆఫర్ కింద సెప్టెంబర్ 30, 2025 వరకు అన్ని ట్రాన్సాక్షన్లు పూర్తిగా ఉచితంగా ఎలాంటి ఛార్జీలు లేకుండా లభిస్తాయని కంపెనీ ప్రకటించింది. కేవలం రూ.100 కనీస పెట్టుబడి నుంచే ఈ సేవను ఉపయోగించుకోవచ్చని సంస్థ తెలిపింది. పర్పెచువల్ ఫ్యూచర్స్‌లో ఎక్స్పైరీ డేట్ ఉండదు. దీంతో ట్రేడర్లు తాము కోరినంతకాలం హోల్డ్ చేసుకునే వీలుంటుంది. ఇది సాధారణ ఫ్యూచర్స్‌లో వచ్చే గడువు సమస్యల్ని తప్పిస్తుంది. లైవ్ మార్కెట్ అప్‌డేట్స్, సురక్షితమైన బ్యాకెండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఈ కొత్త ఉత్పత్తిని అందిస్తున్నామని జియోటస్ తెలిపింది. ఈ సందర్భంగా జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ మాట్లాడుతూ "భారత క్రిప్టో మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇన్వెస్టర్ల అవసరాలకు తగ్గట్టుగా కొత్త ఉత్పత్తులను అందించటం మా లక్ష్యం. పర్పెచువల్ ఫ్యూచర్స్ ప్రారంభం ద్వారా దేశీయ ట్రేడర్లకు గ్లోబల్ స్థాయి అనుభవం ఇవ్వగలమనే నమ్మకం ఉంది. భారత ప్రభుత్వ నియమావళికి అనుగుణంగానే మా ప్లాట్‌ఫామ్ నడుస్తోంది. ఈ కొత్త సదుపాయం క్రిప్టో మార్కెట్ల ఒడిదుడుకులను అధిగమించేందుకు ఇన్వెస్టర్లకు తోడ్పడుతుంది," అని అన్నారు. 2017లో స్థాపించబడిన జియోటస్ ప్రస్తుతం స్పాట్, ఎస్ఐపీ, స్టేకింగ్, ఫ్యూచర్స్ వంటి విభిన్న ఉత్పత్తులను అందిస్తోంది. సురక్షితమైన క్రిప్టో ఎకోసిస్టమ్ నిర్మాణంలో తమ ప్రయత్నాలు ఫలించి, లక్షలాది మంది ఇన్వెస్టర్లకు ప్రథమ ఎంపికగా మారిందని సుబ్బురాజ్ తెలిపారు.

## బడంగ్ పేట్ కమిషనర్ సరస్వతికీ వినతి

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 20): వినాయక హిల్స్‌ఫేస్ టు కాలనీ సమస్యలపై ఏఐసిసి కోఆర్డినేటర్ బొయపల్లి రాఘవేంద్ర రెడ్డి బడంగ్ పేట్ కమిషనర్ సరస్వతికి వినతి అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక హిల్స్ ఫేస్ రెండు కాలనీ సమస్యలపై ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యలకు పరిష్కారానికై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి : డిసీ జకియా సుల్తానా




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక చవితి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో రాబోయే వినాయక చతుర్థి, గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ పై పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది తో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ, ఈ నెల 27 తేది నుండి వచ్చే నెల 6 వ తేది వరకు 11 రోజులు పాటు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రత్యేక పారి శుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. మానవ సేవే మాధవ సేవ అని, గణే ష్ మండపాలు వద్ద, ఆలయాల పరిసరాల లోను పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నా రు. మండపాల వద్ద ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మండపం వద్ద వ్యర్థ సామాగ్రిని స్వచ్ఛ ఆటో టిప్పర్ కు అనుసం ధానం చేయాలని, ప్రతిరోజు మండపాల పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని, ప్రతి మండపం వద్ద బ్లాక్ కవర్లు అందుబాటులో ఉంచాలని, వ్యర్థాలను బ్లాక్ కవర్లో భద్రపరిచి జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు అందించాలని కోరారు. ఈ 11 రోజులు ఎంతో పవిత్రంగా ధీక్షతో పనులు చేపట్టాలని ఇది ఒక మంచి సేవ చేసే అవకాశమన్నారు. సర్కిల్లోని అన్ని ప్రాంతాలలో కాలనీలలో చెట్ల కొమ్ములు విపరీతంగా పేర్కొని ఉన్నాయని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాహనాల ద్వారా అట్టి గ్రీన్ వేస్ట్ ను వెంటనే తొలగించాలని ఆదేశించారు. మండపాల పరిసర ప్రాంతాల లో పిచ్చి మొక్కలు, రాళ్లు, మట్టి కుప్పలు, చెత్తాచెదారాలు ఉండరాదని, ప్రతి మండపం వద్ద ప్రత్యేకంగా మూడు రోజుల్లోపు వ్యర్థాల ను తొలగించాలని అందుకు రాంకి సంస్థ వారు వాహనం ఏర్పాటు చేయాలని సూచిం చారు. ప్రధాన రహదారులపై రాళ్లు, చెత్తా చెదారాలు, జీవీపీ పాయింట్స్ ఉండరాదన్నా రు. భక్తులకు ఎట్టి పరిస్థితులలో అసౌకర్యం కలగరాదన్నారు. సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్, బండ చెరువు వద్ద విగ్రహాల నిమజ్జ నం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతిరోజువార్డుల వారిగా పారిశుద్ధ్య పనులు పనితీరు పై అధికారులు తనిఖీలు చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్కిల్ ఉపవైద్యాధికారిణి కె.మంజుల, శానిటరీ సూపర్వైజర్ చింతా శ్రీనివాస్, రాంకీ సర్కిల్ ఇంచార్జ్ దయానంద్, శానిటరీ జవాన్లు జి.నర్సింగరావు, యాదగిరి, శ్యామ్ సుందర్, భాస్కరరావు, ఎస్ఎఫ్ఏ లు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య, గిరి సంగీత, బాలమణి, వసంత, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో అత్యంత క్రెడిట్ హెల్తీ నగరంగా ఢిల్లీ

**● తర్వాత స్థానాలలో పూణే, కేరళ, చండీగఢ్ ● ఢిల్లీలో సగటు క్రెడిట్ స్కోర్ 746 ● 46 శాతంతో దేశంలోనే అత్యధికం**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశంలో అత్యంత క్రెడిట్ హెల్తీ నగరంగా ఢిల్లీ అవతరించి ంది. ఈ నగరంలో 46 శాతం మంది క్రెడిట్ హెల్తీగా ఉన్నారు. సగటు క్రెడిట్ స్కోర్ 746.. ఇది దేశంలోనే అత్యధిక రికార్డు. రెండో స్థానంలో పుణే నిలిచింది. అక్కడ 44 శాతం మంది వినియోగదా రుల సగటు క్రెడిట్ స్కోర్ 744గా ఉంది. కేరళలో 43 శాతం మంది వినియోగదారుల సగటు స్కోర్ 745గా ఉంది. చండీగఢ్‌లో 43 శాతం మంది వినియోగదారుల సగటు స్కోర్ 744గా నమోదైంది. పైసాబజార్ విడుదల చేసిన 'హౌ ఇండియా చెక్డ్ క్రెడిట్ స్కోర్' నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ పైసాబజార్ నిర్వహించిన 'క్రెడిట్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)' తొలి ఎడిషన్‌లో పాల్గొన్న వారిపై ఆధారపడి రూపొందించామని తెలిపారు. దేశవ్యా ప్తంగా క్రెడిట్ అవగాహన పెంపొందిం చేందుకు రూపొందించిన ఈ ఆన్‌లైన్ గేమిఫైడ్ దేశంలో అత్యధిక క్రెడిట్ స్కోర్ కలిగిన వినియోగదారులను గుర్తించ ˇడం, 710 నగరాల మధ్య అత్యంత క్రెడిట్ హెల్తీ నగరాన్ని ఎంపిక చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో 710 నగరాల నుంచి 47 లక్షల మందికి పైగా క్రెడిట్ స్కోర్ డేటాను 30 రోజుల పాటు సేకరించామన్నారు. ఈ పోటీలో నమోదైన అత్యధిక క్రెడిట్ స్కోర్ 900లో 861.. దేశవ్యాప్తంగా ఐదుగురు ప్రత్యేకంగా పాల్గొన్న వారు సాధించారన్నారు. ఇది వివిధ నేపథ్యాలు, ప్రొఫైల్స్ ఉన్న వారిలోనూ అత్యుత్తమ క్రెడిట్ హెల్త్ సాధ్యమేనని సూచించిందన్నారు. ఈ ఐదుగురు విజేతలు బెంగళూరు, జైపూర్, లక్నో, కేరళ, పుణే నుంచి వచ్చారన్నారు. రెండో అత్యధిక స్కోర్ 859ను ఒక చెన్నై అభ్యర్థి నమోదు చేశారన్నారు. పైసాబజార్‌లో మా నిరంతర ప్రయత్నం క్రెడిట్ అవగాహనను భారత్ ప్రతీ మూలకు తీసుకెళ్లడమేనన్నారు. కేవలం కొద్ది సమయంలోనే లక్షలాది మంది తమ స్కోర్‌ను ట్రాక్ చేయడానికి, అర్థం చేసుకోవడానికి, మెరుగుపరచడానికి ముందుకు వచ్చారన్నారు. ఇకముం దు కూడా కొత్త ఆవిష్కరణలతో క్రెడిట్ అవగాహనను మరింత ఆసక్తికరంగా మార్చి, ఆర్థిక ఆరోగ్యం గురించి చర్చలు ప్రధాన ప్రవాహం లోకి రావడానికి కృషి చేస్తామన్నారు. ఈ అధ్యయనంలో ముంబై, హైదరాబాద్, లక్నో సీపీఎల్లో అత్యంత చురుకైన నగరాలుగా నిలిచాయన్నారు. ఈ మూడు నగరాల నుంచే 15 లక్షల మందికి పైగా పాల్గొన్నారన్నారు. 50 శాతం మందికి పైగా మిల్లెనియల్ వయసు (29%-%44 సంవత్సరాలు)కు చెందినవాం ˇన్నారు. మహిళలు ఎనిమిది శాతంగా ఉన్నా.. వారిలో దాదాపు మూడు వంతులు దక్షిణ భారత నగరాల నుంచి వచ్చారన్నారు. ఇందులో చెన్నై, హైదరాబాద్, బెంగళూరు ముందంజలో ఉన్నాయ న్నారు. సీపీఎల్ లో అత్యంత ఆకర్షణీయమైన అంశాలలో 'జిబ్లి-స్టైల్ సెల్ఫీ ఫీచర్' ఒకటన్నారు. ఇది వినియోగదారులు తమ క్రెడిట్ స్కోర్‌తో కూడిన యానిమేటెడ్ సెల్ఫీ సృష్టించి సోషల్ మీడియాలో పంచుకునేలా చేసిందన్నారు

## కాప్రా తహసిల్దార్ ఎదుట 7గురు పాతనేరస్తులు బైండోవర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బైండోవర్ ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్ర మండల తహసిల్దార్ సుచరిత హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జవహర్‌నగర్ పోలీసులు 7గురు పాత నేరస్థులను కాప్ర మండల తహసిల్దార్ సుచరిత ఎదుట బుదవారం బైండోవర్ చేశారు. ఈసందర్బంగా తహసిల్దార్ మాట్లాడుతూ...వినాయక చవితి ఉత్సవాల్లో ఎవరైనా చట్టాన్ని దుర్వినియోగం చేస్తే జరిమానతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. జవహర్‌నగర్‌కు చెందిన గండికోట సాయి తరుణ్, దుండగుల కృష్ణ, జెర్రిపోతుల భిమయ్య, సూర్యపల్లి శేఖర్, హరిష్‌కుమార్, షేక్ బషీర్, మహ్మద్ అబ్దుల్ అజీజ్ అనే 7గురు పాత నేరస్థులను తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు సీఐ సైదయ్య తెలిపారు. నేర చరిత్ర కలిగిన ప్రతీ ఒక్కరిని బైండోవర్ చేసి తీరుతామని, ఎంతటి వ్యక్తులున్న వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## హైదరాబాదులో వినాయక ఉత్సవాల కోసం గణేష్ విగ్రహాల ఆగమనం ఈవెంట్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్లో గణేష్ పండుగ సందడి మొదలైంది. నగర వ్యాప్తంగా గణేష్ మండపాలను నిర్మిస్తున్నారు. మరోవైపు భారీ గణనాథులను ఆగమనం పేరుతో గ్రాండ్ గా మండపాలకు తీసుకొస్తున్నారు మండప నిర్వాహకులు. హైదరాబాద్‌లోని మూస్రాంబాగ్ %జీకేూ% అసోసియేషన్ నిర్వహకుల 22 ఫీట్ల గణేష్ విగ్రహాన్ని గ్రాండ్ సెలబ్రేషన్స్ తో మండపానికి తరలించారు. ప్రతి ఏటా విభిన్న ఆకృతుల్లో అందమైన గణేష్ విగ్రహాలను నిలబెడు తున్నారు మండప నిర్వాహకులు. ఈ ఏడాది కూడా భారీ గణనాథుడు ఆగమనం కార్యక్రమాన్ని గ్రాండ్ గా నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా గణేష్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గణేశుడి రాక, గణేశోత్సవ వేడుకలలో మహారాష్ట్ర బ్యాండ్ ఆట పాటల , భారీ కలర్ ఫుల్ ఫైర్ క్రా కర్స్ కాలుస్తూ అగమన కార్యక్రమం నిర్వహించారు. గత రెండు మూడేళ్లు కొన్ని ఏళ్లుగా గణేష్ నిమజ్జనం కాకుండా, ఆగమనం కార్యక్రమాలను భారీ సేటప్స్ తో అటపట ల నడుమ మండపాలకి తీసుకొస్తున్న ట్రెండ్ అందరినీ ఆకట్టుకుంది.

## మండాడి మహేష్ కుమార్ యాదవ్‌కు గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు 2025 ప్రదానం



చార్మినార్, మేజర్ న్యూస్: యూట్ కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు మండాడి మహేష్ కుమార్ యాదవ్ కు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ (టీసీసీ) గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు 2025 ను ప్రదానం చేసింది. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ ఏడాది మండాడి మహేష్ కుమార్ యాదవ్ కు అందజేశారు.

## చిరంజీవి జన్మదినం సందర్భంగా.... క్రీడా సామగ్రి పంపిణీ చేసిన మిర్యాల ప్రీతం





చందానగర్,మేజర్ న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా సరస్వతి విద్యా మందిర్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, క్రికెట్ బ్యాట్లు, బ్యాడ్మింటన్ బ్యాట్లు, వికెట్లు, బాల్స్, వాలీబాల్ తదితర క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయకుడు ప్రీతం, సత్య స్పోర్ట్స్ అధినేత దంగేటి సత్యనారాయణ, విద్యా భవన్ బోర్డ్ మెంబర్ రామచంద్ర రెడ్డి, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఫౌండర్ మెంబర్స్ సత్తి అప్పారావు, రమణ, ప్రసాద్, ఫ్యాన్స్ అధ్యక్షుడు దొరబాబు, జనరల్ సెక్రెటరీ రాంబాబు, బిర్లా శ్రావణ్, మహేష్, జివి నారాయణ, లోక శ్రీ సోమేశ్వరావు, శంకర్, చలం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి, తిక్కిరెడ్డి, ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఇస్నాపూర్ టు చందానగర్ గాలి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# నల్లగండ్ల ఫ్లై ఓవర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

### రాపిడో డ్రైవర్ మృతి

మియాపూర్,మేజర్ న్యూస్ : ఆగి ఉన్న వాహనాన్ని ఢీ కొట్టడంతో రాపిడో డ్రైవర్ మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల ఫ్లై ఓవర్ వద్ద ఉదయం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎం.తరుణ్ వృత్తి: రాపిడో డ్రైవర్, నివాసం: సాయి నగర్ కాలనీ, రోడ్ నం.4, ఆర్.సి.పురం లో నివాసం ఉంటున్నాడు.కాగా బుధవారం ఉదయం సుమారు 05:00 గంటల సమయంలో, మృతుడు తన డియో స్కూటీ (%ూ07జు% 1991) పై ప్రయాణిస్తుండగా, నల్లగండ్ల ఫ్లైఓవర్‌పై రహదారి పక్కన నిలిపివుంచిన చెత్త బండిని, గార్బేజ్ వాన్ (%ూ34ూ%4426) ను అతివేగంతో ఢీ కొట్టాడు దీంతో కింద పడిపోయిన తరుణ్ ముఖానికి తీవ్రంగా గాయమై రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ప్రపంచంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలి : సీఎం రేవంత్ రెడ్డి

## గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సమీపంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ భవనంతో పాటు సమీకృత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయాలకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిల పాత్ర ఎంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 1994 నుండి 2014 వరకు హైదరాబాద్ నగరాన్ని ఆనాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడుతోందని తెలిపారు. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం చాలా అవసరమని అన్నారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల్లో తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళన, మూసీ పునరుజ్జీవం, మధ్య తరగతి ప్రజలకు రాజీవ్ స్వగృహ గృహ నిర్మాణం, నైట్ ఎకానమీని పెంచుతూ విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి సంబంధించిన ప్రణాళికలను సమగ్రంగా వివరించారు."ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పరిస్థితులు పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలి.గచ్చిబౌలిలో 3 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వచ్చే రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రులకు,అధికారులను సీఎం ఆదేశించారు. కార్యాలయాలల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి గంటల కొద్ది నిరీక్షించే పనిలేకుండా టైమ్ స్లాట్ ప్రకారం పనులు ప్రజలకు పనులు పూర్తి కావాలి.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అపర్ణ గ్రూప్ 30 కోట్ల రూపాయలు వెచ్చించి ఈ కార్యాలయం నిర్మాణానికి ముందుకు రావడం పట్ల సంస్థ ఎండీ ఉదయ్ కి మనస్పూర్తిగా సీఎం అభినందనలు తెలిపారు.. మిగతా కార్యాలయాలను కూడా ఇదే స్పూర్తితో మంత్రులు చొరవ తీసుకుని పూర్తయ్యేలా చూడాలి.వచ్చే పదేళ్లలో ప్రపంచమంతా హైదరాబాద్ నగరాన్ని చూడటానికి వచ్చే విధంగా తీర్చిదిద్దుతాం. గత పాలకులు కొంత పరిమితితో కూడిన దృక్పథంతో ముందుకు వెళ్లారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం విశాల దృక్పథంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో అభివృద్ధిని అడ్డుకునే వారంతా శత్రువులే. అలాంటి వారిని నిలువరించాల్సిన బాధ్యత ప్రజలదే.ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి , నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,గంగాధర్ రెడ్డి,జగదీశ్వర్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాస్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మ్యాన్ హెూల్‌లో పడి వ్యక్తి మృతి

చందానగర్,మేజర్ న్యూస్ : ప్రమాదవ శాత్తు డ్రెయినేజీ మాన్‌హెూల్ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశాకు చెందిన రాకేష్ జేనా (39) మృతిచెందాడు. 16 ఆగస్టు రాత్రి ఆయన మోటార్‌సైకిల్ (%ం+0కొూదీ%3970) పై వెళ్తుండగా ఒడిశా రాష్ట్రం జాజపూర్ జిల్లా, చందన్‌పూర్ గ్రామానికి చెందిన రాకేష్ జేనా (39 సంవత్సరాలు), వృత్తి: ప్లంబర్, జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చి, ఈసిఐఎల్ మల్లాపూర్, అశోకనగర్ వద్ద నివాసం ఉండేవాడు.16-08-2025 న రాత్రి సుమారు 8:30 గంటలకు, రాకేష్ జేనా తన మోటార్‌సైకిల్ (పల్సర్ %-% నం. %ం+0కొూదీ%3970)పై చందానగర్‌లోని పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డులోని అపర్ణ కన్‌స్ట్రక్షన్ సమీపంలో వెళ్తుండగా, రహదారి పక్కన ఉన్న డ్రెయినేజీ మాన్‌హెూల్ పై నుంచి వెళ్ళడం వల్ల వాహనం స్కిడ్ అయి పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు, ఎడమ చేయికి తీవ్ర గాయాలు అయ్యాయి.గాయపడిన రాకేష్ జేనా ను చికిత్స నిమిత్తం వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని నగర ట్రాఫిక్ డి.సి.పి.-2 సమీక్షా సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రాబోవు గణేష్ ఉత్సవాల రాకను పురస్కరించుకుని నగర ట్రాఫిక్ డి.సి.పి.-2 ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు మండపాలకు చేర్చే విషయంలో, గణేష్ నిమజ్జనంలో ట్రాఫిక్ సమస్యలు,పార్కింగ్, ట్రాఫిక్ దారి మళ్లింపు,పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవల్సిన చర్యలు,ఏర్పాట్ల గురించి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లకు తగిన అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ అదనపు డి.సి.పి., ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై లీకవుతున్న డ్రైనేజీ నీళ్లను తొలగించిన పోలీసులు




మియాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు చోట్ల పోలీసులు ట్రాఫిక్ సజావుగా సాగేందుకు వీలుగా చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే స్థానికంగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ రోడ్డులో డ్రైనేజీ పైప్ లైన్ నీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో చర్యలు చేపట్టారు. డ్రైనేజీ నీళ్లను తొలగించి మరో పైప్‌లైన్‌కు అనుసంధానం చేశారు. దీంతో ట్రాఫిక్ సజావుగా కొనసాగుతుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# శాంతినగర్‌లోని వెస్ట్ గార్డెన్‌లో సెంట్రల్ జోన్ పీస్ కమిటీ సమావేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గణేష్ పండుగ,మిలాద్ ఉన్ నబీ పండుగలు ఒకేసారి రావడంతో,ముందస్తు చర్యగా శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా ముందు జాగ్రత్త చర్యగా సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పావల్లి అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. శిల్పావల్లి మాట్లాడుతూ గణేష్ పండుగ,మిలాద్ ఉన్ నబీ పండుగలు ఒకేసారి రావడంవల్ల, నగరంలో మతసామరస్యం వర్ధిల్లాలని,ఇరు మతాలకు సంబంధించిన పండుగలు ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా ప్రజలు,పీస్ కమిటీ సభ్యులు తమ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో శశికాంత్‌జీ,శ్రీకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమీషనరేట్‌లోని టిజిఐసిసిసిలో ఎగ్జిక్యూటీవ్ కోర్టును నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్‌లో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన ఎగ్జిక్యూటీవ్ కోర్టును నిర్వహించారు. ఈ కోర్టులో సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్,సౌత్ ఈస్ట్‌లలో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోడానికి వివిధ రౌడీషీటర్లు,క్రిమినల్ గ్యాంగ్‌లమధ్య జరుగుతున్న గొడవలను పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్లనుంచి వచ్చిన నివేదికలను సి.వి. ఆనంద్ పరిశీలించారు. ఈ నివేదికల ప్రకారం ఈ గ్యాంగ్‌లు పరస్పరం దాడులు ,హత్యలు ,హత్యాయత్నాలు వంటి నేరాలకు పాల్పడ్డారని తెలిపారు. కోర్టు విచారణలో 10 పోలీసు స్టేషన్లకు సంబంధించిన 11 గ్యాంగ్‌లకు సంబంధించిన 101 సభ్యులను విడిగా విచారించారు. అందులో 6 గ్యాంగ్‌లు తమ పెద్దలు,కుటుంబ సభ్యుల సమక్షంలో శాంతియుతంగా రాజీ చేసుకున్నామని తెలిపారు. మిగిలిన గ్యాంగ్‌లు తమ విచారణ తర్వాత ఏటువంటి నేరాలకు పాల్పడలేదని,భవిష్యత్తులో కూడా శాంతియుతంగా ఉంటామని తగిన హామీ ఇచ్చారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నట్లయితే, వారికి బిఎన్ఎస్ఎస్,2023లోని సెక్షన్ 126 ప్రకారం కొంత కాలం పాటు శాంతిని కొనసాగించాలని బాండ్ రాయించుకుంటామని ఆయన తెలిపారు. ఈకోర్టు విచారణను తదుపరి విచారణను వాయిదా వేశారు. ఈ కోర్టుకు స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావుతోపాటు 10 పోలీస్ స్టేషన్ల పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.